



# గానకళ
సంగీత మాసపత్రిక

#30-1-29, రంగయ్యనాయుడు వీధి, కాకినాడ - 533 001, సెల్ : 9441488721

సహాయ సంపాదకులు
**శ్రీ వాసా గోపీనాథరావు**
విశ్రాంత ప్రిన్సిపాల్, సంగీత నృత్యకళాశాల, హైదరాబాద్
**శ్రీ కె.వి.బ్రహ్మానందం,**
విజయవాడ, విశ్రాంతాచార్యులు, ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల
**శ్రీ మండలీక సీతారాఘవరావు**, చెన్నై
**శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి**, కాకినాడ

అసోసియేట్ ఎడిటర్స్
**శ్రీ ధర్మాల రామమూర్తి**
(హైదరాబాద్)

**డా॥ బి.యస్.వి.ప్రసాద్,**
అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ మృదంగం
కాశీవిశ్వవిద్యాలయం, వారణాసి.

**సంపుటి -56 | నవంబరు - 2019 | సంచిక - 06**



**సంపాదకవర్గం :**
శ్రీ ఆకెళ్ల మల్లికార్జునశర్మ
శ్రీ మల్లాది సూరిబాబు
శ్రీ పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రి
శ్రీ నేమాని సోమయాజులు
శ్రీ తాతపూడి వెంకట సుబ్బరాయ శాస్త్రి
డా॥ శ్రీమతి ద్వారం వి.జె.లక్ష్మి
డా॥ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం
డా॥ ఎమ్. పురుషోత్తమాచార్య
శ్రీ కె.ఎస్.ఆర్. బాలకృష్ణ శాస్త్రి
శ్రీ జొన్నలగడ్డ సూర్య ఈశ్వర ప్రసాద్
శ్రీ విష్ణుభట్ల శ్రీరామ చంద్రమూర్తి
విజయనగరం కుమారి డి.వర్ధని
శ్రీమతి మల్లాప్రగడ జోగులాంబ
డా॥ ఆర్. మాధురి దేవి
శ్రీమతి బురిడి అనూరాధ పరుశురాం
శ్రీ ఎమ్.వి.సింహాచల శాస్త్రి భాగవతార్
శ్రీ ఇ.వి.కృష్ణమాచార్యులు

**సారధ్య సంఘం :**
శ్రీ ఎం.ఎస్.శ్రీనివాస్
శ్రీ ఎన్.వి. రమణ
శ్రీ బి. మారుతీ రఘురామ్
శ్రీ ఎమ్.అచ్యుత రామయ్య
డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం
శ్రీమతి నూలి వెంకట లక్ష్మీదేవి, M.A.,M.A.,M.A.
శ్రీమతి వై. రమాప్రభ, ,M.A., (Music)
శ్రీమతి ఎస్. సుబ్బలక్ష్మి, M.A.,M.A.,M.A. (Music)
శ్రీమతి పి.రమాదేవి, హనుమకొండ
శ్రీమతి ప్రభల రాజేశ్వరి
శ్రీమతి ఎ. భారతీదేవి, గుంటూరు
శ్రీమతి ఎమ్.వై.శేషురాణి, గుంటూరు
కుమారి మండపాక నాగలక్ష్మి


పేజిలలో ఈ సంచికలో...


| | | |
|---|---|---|
| 2. | మన లలిత సంగీతం | -శ్రీ మల్లాది సూరిబాబు |
| 4. | ఆ మధుర గానానికి ప్రాణం సునాదమే... | - శ్రీ మల్లాది సూరిబాబు |
| 8. | వైణిక శిఖామణి చిట్టిబాబు | - శ్రీ మోదుమూడి సుధాకర్ |
| 9. | సంగీత పరిణామములు - వాగ్గేయకారుల రచనాశిల్ప | - వేమూరి రామలక్ష్మి |
| 12. | హిందుస్థానీ సంగీత పద్ధతి ధ్రుపద్ | - ప్రొ॥ శ్రీమతి ద్వారం లక్ష్మి |
| 13. | ఓలేటి 'సంగీత శిక్షణ' కోదండరామం - భజామి | |
| 14. | సంగీతము - కళలు | - శ్రీ శ్రీకుప్పా శ్రీనివాసశాస్త్రి |
| 15. | రామదాసు కీర్తనలు | |
| 22. | సంగీత సభల కార్యకలాపములు | - 'విహారి' |


## ముఖచిత్రం

1. కార్తికేయ గాన సభ దశమ వార్షికోత్సవంలో అన్నవరపురామస్వామిగారికి 'నాదతేజోనిధి' పురస్కారం అందిస్తున్న దృశ్యం.
2. 'చాగంటి సత్సంగం'-విశాఖవారు 'కులపతి' శ్రీ ఐ.వి.ఎల్.శాస్త్రిగార్కి చాగంటి కోటేశ్వరరావుగారి చేతులమీదుగా సత్కారంజరుపుతున్న దృశ్యం.
3. చెన్నై-వాణీ మహల్‌లో మహరాజపురం విశ్వనాధయ్యర్ స్మారక అవార్డును అందుకొంటున్న మల్లాదిసూరిబాబు-వైలన్ విద్వాంసులు ఎమ్.ఎ.సుందరేశన్.
4. కైశిక ద్వాదశి మహోత్సవాలలో యజ్ఞ వరాహ క్షేత్రంలో వరదాచారియర్ స్మారక పురస్కారం పొందిన మృదంగవిద్వాంసులు డా॥శ్రీనివాస గోపాలన్
5. హైదరాబాద్ స్వరవాహినీ సంగీత నిలయం ప్రథమ వార్షికోత్సవంలో డా॥ వై. రమాప్రభచే సన్మానింపబడుతున్న శ్రీ ఎమ్.చిత్తరంజన్.
6. కాకినాడలో'కేళిక'నాట్య కళాకారుల సమాఖ్య సంస్థ ప్రారంభోత్సవ సభ.
7. ఆంధ్రరాష్ట్ర అవతరణ మహోత్సవాలలో ప్రభుత్వ సత్కారం పొందిన నృత్య దర్శకులు శ్రీ కాజ వెంకట సుబ్రహ్మణ్యం.
8. 'శాంకరీ నాట్యస్థల్' హైదరాబాద్ విద్యార్థులు వారణాశిలో నాట్యగురువు శ్రీమతి విజయవల్లీ భరద్వాజ్ ఆధ్వర్యంలో విశేష ప్రదర్శనలిచ్చి మన్ననలు పొందారు.

Email : ganakalamagazine@yahoo.co.in కు కళాకారులు, సంస్థలు వార్తలు, ఫోటోలు పంపవచ్చు.

# మన లలిత సంగీతం


మల్లాది సూరిబాబు, సెల్ : 9052765490



విన్న వెంటనే ఆనందాన్నిచ్చేది సంగీతం. సాహిత్యం ఆలోచించిన కొద్దీ అమృతమయమైన అనుభూతినిస్తుంది. సంగీతానికి సొంపు కూర్చేది సాహిత్యం. సాహిత్యానికి ఇంపు కూర్చేది సంగీతం. శుద్ధమైన కర్ణాటక సంగీతానికైనా, సరళంగా వినబడే లలిత సంగీతానికైనా ఇదే లక్ష్యం. స్వతంత్రం రాకముందు మనకు రేడియో కేంద్రమంటూ లేదు.

మద్రాసు కేంద్రం నుంచే తెలుగు కార్యక్రమాలు కూడా ప్రసారమవుతూ ఉండేవి. 1938 సం॥లో మద్రాస్ కేంద్రం వచ్చింది.

1939 సం॥లో మల్లవరపు విశ్వేశ్వరరావుగారు 'బిల్హణీయం' అనే సంగీత రూపకాన్ని రచిస్తే 'బాలకవి' బి.వి.నరసింహారావు సంగీతం సమకూర్చారు. ఆ రూపకం మదరాసు రేడియో కేంద్రం నుండి ప్రసారమవ్వటంతో సంగీత రూపకాల ప్రస్థానం ప్రారంభమైంది.



డా.బాలాంత్రపు రజనీకాంతరావుగారు.

క్రమంగా లలిత గీతాలు ప్రసారమవటం మొదలయ్యాయి. 1940 ప్రాంతంలో జరిగిన సంగతి. మదరాసు రేడియో కేంద్రం డైరెక్టర్ ఎస్.ఎన్.మూర్తిగారు, ఒక ఫిలిమ్ రికార్డింగ్ థియేటర్‌కి వెళ్లి సాలూరు రాజేశ్వరరావు, ఆర్.బాలసరస్వతి గార్లను కలిసి, 'మీరిద్దరూ మా కేంద్రానికి వచ్చి కొన్ని లలిత గీతాలు పాడండి. మా కేంద్రం నుండి లలిత గీతాలు ప్రసారం చేయాలను కుంటున్నాం' అన్నారట.

హైదరాబాద్‌ల 'దక్కను' రేడియో కేంద్రం ఉన్నా, అది నిజాం ప్రభువుల పాలనలో వుంటూ తెలుగుకు చాలా ప్రాముఖ్యత ఇవ్వటంవల్ల, మద్రాసు కేంద్రమొక్కటే అలా కొన్ని తెలుగు కార్యక్రమాలను ప్రసారం చేయటం ప్రారంభించింది.

'గీతావళి' అనే పేరుతో లలిత సంగీత కార్యక్రమాలుండేవి. మద్రాసు లలిత సంగీత శాఖకు ఇన్‌చార్జి డా.బాలాంత్రపు రజనీకాంతరావుగారు. శాస్త్రీయ సంగీత నిర్వాహకులుగా వోలేటి వెంకటేశ్వర్లు, లలిత సంగీత శాఖకు బాలమురళీకృష్ణ, రజని, పాలగుమ్మి విశ్వనాథంలను నియమించారు. అందరూ హేమాహేమీలే.



సుప్రసిద్ధ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర్రావు, బాలసరస్వతీ దేవి, ఎస్.వరలక్ష్మి, సీత, అనసూయ, టంగుటూరి సూర్యకుమారి, ఎం.ఎస్. రామారావు, భానుమతి, పక్కలంక సరళ, జి.వైదేహి, కోవెల శాంత, బి.గోపాలం, రజని, మల్లిక మొదలైన అనేక మంది గాయనీ గాయకులు అప్పట్లో ఎన్నో మధురాతి మధురమైన గీతాలు పాడారు.

అలా పాడిన పాటలన్నీ తెలుగు రేడియో కేంద్రాల్లో టి.ఎస్.రికార్డులుగా (Transcription Service Records) భద్రపరచబడి ఉన్నాయి.

ఉదయం వేళల్లో ఇటీవల ఈ పాటలు విజయవాడ కేంద్రం నుండి ప్రసారమవుతూ వినటానికి నోచుకుంటున్నాయి. ఓపికతో వినే ప్రయత్నం చేస్తే, రణగొణ ధ్వనుల కాలుష్యంతో నిండిపోయిన చౌకబారు పాటలకూ, వీటికీ గల తేడా ఏమిటో గమనించగలం.

ఒకప్పుడు కేంద్ర సమాచార ప్రసార శాఖామాత్యులు కేస్కర్ రేడియో కేంద్రాల్లో సినిమా పాటల ప్రసార నిడివిని తగ్గించమని ఆదేశాలివ్వటం వల్ల ఆ స్థానాన్ని లలిత గీతాలతో భర్తీ చేయమని

ఆయన అభిప్రాయంగా భావించిన అధికారులు ఈ లలిత సంగీత గానానికి మొగ్గుచూపారు. ఆయా కేంద్రాల్లో లలిత సంగీత ప్రయోక్తలను నియమించారు. ఆయా భాషలలో ఆధునిక గేయాలను, భావగీతాలను రచించిన కవుల గేయాలను, రాయల్టీ పద్ధతిపై స్వీకరించేవారు.

వాటిని వివిధ లలిత సంగీత ప్రయోక్తలకిచ్చి, వాటికి సంగీతం కూర్చి, సమర్థులైన గాయనీ గాయకులచేత పాడించేవారు.

అంతేకాదు. దీని కోసం ఒక వాద్య బృందాన్ని కూడా ఏర్పాటు చేశారు. మద్రాసు కేంద్రంగా ఈ వాద్య బృందానికి డా.బాలాంత్రపు రజనీకాంతరావు ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్‌గా, లలిత సంగీత శాఖ ప్రారంభమైంది.

సహాయకులుగా మల్లిక్ (కందుల మల్లికార్జునరావు), ఎ.నారాయణయ్యర్ (గోటు వాద్యవిద్వాంసులు), సి.హెచ్.గోపాలశర్మ (వయోలిన్), సి.హెచ్.కామేశ్వరశర్మ (వీణ) మొదలైన 15 మంది కళాకారులతో ఈ బృందం ఉండేది.

నిజానికి కేస్కర్ ఆదేశాలకు ముందే మద్రాసు కేంద్రంలో లలిత సంగీత సృష్టి ప్రారంభమైంది.

'రమ్యాలోకం' (సంగీతంలో ప్రయోగాలు) అని ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రసారమయ్యేది.

రూపకల్పన చేసినది రజనీయే.

ఈ రమ్యాలోకంలో శ్రీమతులు వసుంధరాదేవి (సినీనటి వైజయంతిమాల తల్లి) డి.కె.పట్టమ్మాళ్, టంగుటూరి సూర్యకుమారి, రావు బాలసరస్వతీ దేవి, వాద్య విద్వాంసులైన శ్రీ ఈమని శంకరశాస్త్రి, శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు, ఎస్.బాలచందర్, ఇంకా ఇతర వాద్య బృందం.

1950 ప్రాంతానికి రేడియో కేంద్రాలకు లలిత శాఖలు ఏర్పడటంతో లలిత గీతాలు, భావగీతాల ప్రసారాలు పెరుగుతూ ప్రసిద్ధులైన గాయనీ గాయకులతో ఈ భావగీతాలు రికార్డు చేయటం ప్రారంభించారు. ఆకాశవాణి లలిత సంగీత ఆడిషన్ కోసంనిర్దేశించిన నియమాలు, నిబంధనలూ ఈ గాయనీ గాయకుల సంగీత ప్రమాణాలాధారంగా, ప్రాతిపదికపై ఏర్పడినవే.

లలిత సంగీతంలో ఆడిషన్ నిర్వహించి 'ఘంటసాల'ను ఎంపిక చేసినది డా॥బాలాంత్రపు రజనీకాంతరావే. లలిత సంగీతానికి అదో స్వర్ణయుగం. శాస్త్రీయ సంగీత విద్వాంసులు సైతం ఈ పాటలను ఆసక్తిగా వినేవారు. ఒకవైపు ఘంటసాల, మరోవైపు రాజేశ్వర్రావ్, ఆర్.బాలసరస్వతి విస్తృతంగా పాటలు పాడేవారు. వీరితోపాటు ఎస్.వరలక్ష్మి (సినీ నటి), ఎ.పి.కోమల, సుమిత్ర, జి.వైదేహి, మల్లిక్, పి.సుశీల, లీల, ఎ.ఎం.రాజా, పిఠాపురం నాగేశ్వర్రావు, బి.గోపాలం, చిత్తరంజన్ అనేకమంది మరపురాని మధురమైన పాటలు పాడారు.

లబ్ధప్రతిష్ఠులైన కుమారి శ్రీరంగం గోపాలరత్నం, వింజమూరి లక్ష్మి,వేదవతీ ప్రభాకరరావు,వి.బి.కనకదుర్గ, ఎం.వి.రమణమూర్తి, ఎం.ఎస్.రామారావు, మోహన్‌రాజు, ఎన్.సి.వి.జగన్నాథాచార్యులు మొదలైన వారంతా లలిత గీతాలెన్నింటికో ప్రాణప్రతిష్ఠ చేసినవారే.

డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడిన పాటలు వాటికవే సాటి.

'నిష్ఠగా, దీక్షగా సంగీతం నేర్చుకుంటే తప్ప ఇటువంటి పాటలు పాడలేం సుమా!' అనుకుంటూ శ్రోతలు ఆసక్తిగా వినేవారు.

వీరందరూ.. రేడియోకి సంగీత గౌరవాన్ని ఇనుమడింపజేసిన మహానుభావులు. సాలూరి రాజేశ్వర్రావు రేడియో కోసం పాడిన పాటలన్నీ పరిశోధన చేసుకుంటూ మననం చేసుకోవలసిన ఆణిముత్యాలు–లలిత సంగీతానికి ఏం కావాలో, ఎలా పాడితే పదిమందీ వింటారో తెలిసినవారు.

రేడియో కోసం ఘంటసాల పాడిన పాటల్లో–

–పాడకే నా రాణి, పాడకే పాట

–తలనిండ పూదండ దాల్చిన రాణి

–జీవితమంతా కలయేనా

–పాడనా ప్రభూ పాడనా

మొదలైనవి రసిక జన హృదయాల్లో నిల్చిపోయాయి. లీలతో కలిసి పాడిన, వెలిగించవే చిన్ని వలపు దీపమ్ము, ఆరుద్ర రాసిన యుగళ గీతం 'ఫక్కున నీవు నవ్విన చాలు' అనే పాట చాలా ప్రసిద్ధమైనవి.

ఈ పాటలన్నీ రేడియోకు సంగీత గౌరవాన్ని తెచ్చినవే. ఆ తర్వాత కొన్ని పాటలు హెచ్.ఎం.వి. కంపెనీ వారు రికార్డు చేశారు.

ఘంటసాల వంటి 'జీవం' కలిగిన కంఠస్వరాలు చాలా అరుదు. సినిమా సంగీతానికి దిశను, దశనూ నిర్దేశించిన గాయకుడు ఘంటసాల – తెలుగు చలనచిత్రరంగానికొస్తే ఏదో కాలక్షేపంగా సినిమా పాటలు వినే అభిమానులకు, రసికులకూ, సంప్రదాయ సంగీతంలోని 'రుచి' ని పంచిన నేపథ్య గాయకుడు.

ఎస్.రాజేశ్వర్రావు పాడిన 'రజని' గీతం 'చల్లగాలిలో యమునా తటిపై' 'ఓ విభావరి' పాటలు 'ఘనా ఘనా గర్జింపవో' అనే ఘంటసాల పాడిన పాట, ముందు రికార్డులుగా వచ్చాయి. ఆ తర్వాత వాటి వరుసలు నెమ్మదిగా సినిమాలలో చేరిపోయాయి.

ఈ పాటలన్నింటికీ సూత్రధారి రజని. ఘంటసాల, శ్రోతల స్థాయికి దిగిపోయి పాడలేదు. ఆయన స్థాయికి శ్రోతలే ఎదిగారు. అటువంటి గాయకుణ్ణి బ్రహ్మ మళ్లీ సృష్టిస్తాడా?

గేయం అనగానే స్ఫురించే పేరు దేవులపల్లి కృష్ణశాస్త్రి. సంగీత సాహిత్యాల మీద సమాన అధికారంగల వాగ్గేయకారుల తర్వాత ఒక గేయం ప్రాచుర్యం పొందాలంటే సంగీతం వాడితో సంబంధం

# ఆ మధుర గానానికి ప్రాణం సునాదమే...

## డిశంబరు 29 ఓలేటి వారి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసం.

అప్పటికీ జ్ఞానం రాని శిశువుకూ, ఎప్పటికీ జ్ఞానం తెలియని పశువుకూ జ్ఞానం వున్నా పాలుపోసే వానినే కాటేసే గుణం వున్న భయంకరమైన సర్పాలకూ నచ్చేది సంగీతం – కారణం? నాదం.

శృతి సుఖంలో వున్న మాయే అది. వెయ్యి ఆవుల్లో లేగదూడ తన తల్లిని ఎలా వెదుక్కుని గుర్తించి అపరిమితానందాన్ని పొందుతుందో గాయకులు ఈ శృతి మాధుర్యం కోసం అలా తపిస్తారు. అందులోనే రమిస్తారు. ఈ లక్షణం ముఖ్యంగా కర్ణాటక సంగీతం పాడే విద్వాంసుల కంటే ఒకపాలు హిందుస్థానీ సంగీతం పాడే వారికెక్కువ. శృతిలో కంఠం నిలిపేందుకు వాళ్లు చేసే సాధన చాలా ప్రధానంగా ఉంటుంది. ఇది కర్ణాటక సంగీతం పాడేవారికి తక్కువ. శృతి మాధుర్యంలోని 'సుఖం' చెబితే రాదు.ఎవరికి వారు తెలుసుకోవాలి. ఈ జ్ఞానం కలిగిన గురువుల శిక్షణలో మాత్రమే లభించే అరుదైన లక్షణం ఇది. సంగీతంలో ఓనమాలు తెలియని వారే 'అపశృతి' దోషం చాలా తేలికగా ఇట్టే గుర్తిసారు.



ఇంక సంగీతం జ్ఞానం తెలిసిన వారైతే, చెప్పేదేముంది? తక్షణం లేచి వెళ్లిపోతారు.

ఓంకార నాదాను సంధానమైన గానానికి రెండే రెండు మూల స్తంభాలు. ఒకటి శృతి. మరొకటి లయ. సంగీత సౌధంపునాది మొత్తం వీటి మీదే ఆధారపడి ఉంటుంది. పరమానందం లభించేది వీటి వల్లనే.. అని తెలిసిన గాయకులే 'నాదయోగులు'.

తింటే ఆకలి తీరుతుంది.

మంచినీరు తాగితే దాహం తీరుతుంది.

కొంత సమయం గడిచిన తర్వాత మళ్లీ అదే ఆకలి, అదే దాహం.

తాత్కాలికంగా లభించే ఆనందం అలాగే ఉంటుంది. నాదలోలురై బ్రహ్మానందం అనుభవించే వాళ్లకు అనలు ఆకలిదప్పుల నమస్యే ఉండదంటారు. అందుకే త్యాగయ్య నిద్దుర నిరాకరించి, ముద్దుగ తంబురబట్టి శుద్ధమైన మనస్సుతో

ఉండి తీరాలని భావించిన వారిలో దేవులపల్లి వారొకరు. అందుకే ఆయన పాట వ్రాస్తున్నప్పుడు సంగీత ప్రయోక్త లేదా గాయకుడు పక్కనే ఉండేవారు.

అటువంటి వారిలో మొదటి రోజుల్లో అనసూయదేవి (సీత, అనసూయ గాయకద్వయంలో వారు) మద్రాసులో రజని, హైదరాబాద్ ఆకాశవాణిలో చేరినప్పటి నుండి పాలగుమ్మి విశ్వనాథం గారలు ప్రముఖులు.

కృష్ణశాస్త్రి గారనేవారట. కవిత్వం, సంగీత స్థాయికి ఎదగాలి. పాట వ్రాసే వాడికి లోపల సంగీతం ఉండి ఉండాలి. శబ్దాలంకారాలు పరిమితంగా ఉండాలి అని.

ఈ సందర్భంలో సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు శ్రీ వోలేటి పాడిన,గడచేనటే సఖీ ఈ రాతిరి' అనే పాటను గూర్చి ముచ్చటించాలి.

వోలేటి గారు హిందూస్తానీ సంగీత ప్రియుడన్న సంగతి అందరికీ తెలుసు. పాకిస్తాన్‌గాయకద్వయం సలామత్ ఆలీఖాన్, నజావత్ ఆలీఖాన్ ఆలపించిన 'పహాడీ' రాత్రంతా ఓ రోజు వినేసి, మరునాడు కృష్ణశాస్త్రి గారికి ట్యూన్ ఇచ్చారు. పాటకు పల్లవి మాత్రమే సిద్ధమైంది. మరునాడు రవీంద్రభారతిలో పాడాలి.

రవీంద్రభారతి ఆడిటోరియంలో వోలేటిగారు స్టేజీ ఎక్కడానికి అరగంట ముందు మిగతా చరణాలు రాసి, చేతికిచ్చారు కృష్ణశాస్త్రి. అలవోకగా అద్భుతంగా పాడేశారాయన.

కొందరు గాయకులు గంధర్వాంశతో జన్మిస్తారు – పుట్టుకతోనే వారికి శృతిలయలు రెండూ పుష్కలంగా ఉంటాయి. ఎవరికైనా వయసు పెరుగుతున్న కొద్దీ గాత్ర ధర్మంలలో మార్పు కనిస్తూంటుంది.

బాగా పాడగలిగే వయసులో వున్నప్పుడే ఆ పాటలన్నీ ఎప్పుడో రికార్డు చేశారు కాబట్టి ఈ వేళ ఆనందంగా వింటున్నాం.

ప్రతి రేడియో కేంద్రానికీ, లలిత సంగీతం పాడేవారు వందల సంఖ్యల్లో ఉన్నారు. వారిలో అత్యున్నత స్థాయిలో పాడేవారిని ఎంపిక చేసి పాడించి శాశ్వత ప్రాతిపదికపై ఆ పాటల్ని భద్రపరిచే ఏర్పాట్లు చేయవచ్చు.

ఆకాశవాణి అధికారులే ఈ పనికి పూనుకోవాలి.

ఈవేళ సినిమా పాటల కోసం రేడియోలు వినేవారు గణనీయంగా తగ్గిపోయారు. సెల్‌ఫోన్‌లలోనే వందలాది పాటలు వినగలుగుతున్నారుగా!

మంచి సాహిత్యం, హాయినిగొల్పే సంగీతం, మేళవించి పాడే పాటలు వినాలను కొనేవారున్నారు.

సుస్వరములతో పరమాత్మను స్మరించే వారికి లభించేది బ్రహ్మానందమని తాను అనుభవించి లోకానికి చెప్పాడు.

నాదోపాసన చేతనే బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ప్రకాశిస్తున్నారు. ఈ ముగ్గురూ వేదాల నుద్ధరించిన మహానుభావులు, మంత్రాధీనులు అని తీర్మానిస్తాడు కూడా.

'మందార మకరంద మాధుర్యమునదేలు మధుపంబువోవునే మదనములకు' అంటాడు పోతన భాగవతంలో.

'ఆనందమనేది ఎవరి వల్ల లభిస్తోందో ముక్కుపచ్చలారని ప్రహ్లాదుడికి తెలిసినట్లుగా తండ్రికి తెలియలేదంటే అదీ! సంస్కారంలోని తేడా! సంగీతమైనా ఇంతే. ఎవరైనా సరే! రుచి తెలియనంతకాలం ఏం పాడినా, ఎంతకాలం పాడినా మనసులోకి ప్రవేశించదు. ఏదో చెవులలో కాసేపు వినేంత వరకే పరిమితమై కూర్చుంటుంది. అదో రకమైన ధ్వని. ఇంకెందుకా పాట? సంగీతానందం కోసమే. సంగీతం పాడే కొందరు నిజమైన విద్వాంసులు బ్రహ్మానందాన్ని అనుభవిస్తూ దాని కోసమే వెంపర్లాడే రుచికలిగిన శ్రోతల కోసం వెదుకుతారు విద్వాంసులు. అందుకే 'వక్తా శ్రోతా చ దుర్లభా!' వినగలిగే చెవులుంటే కనగలిగే మనసుంటేనే అలాటి ఆనందం దొరుకుతుంది – జన్మ సంస్కారమే పునాది.

ఓ అబ్దుల్ కరీంఖాన్, అల్లావుద్దీన్ ఖాన్, ఓ బడేగులామాలీ ఖాన్, ఉస్తాద్ అమీర్‌ఖాన్, రోషనారా బేగం, బిస్మిల్లా ఖాన్, భీమ్‌సేన్ జోషి, జస్‌రాజ్, మల్లికార్జున్‌మన్‌సూర్, హరిప్రసాద్ చౌరాసియా లాంటి మహా విద్వాంసుల సంగీతాన్ని వినండి. 'నాదానుభూతి'కి అర్థం తెలుస్తుంది.

శృతి మాధుర్యంలో మజా తెలుస్తుంది. నాదానుభూతి నివ్వని పాట పాడితేనేమి? పాడకపోతేనేమి? మన కర్ణాటక సంగీతంలో ప్రసిద్ధులైన నాదయోగులు కొందరున్నారు. వీరికి లౌకిక విషయాల పట్ల ఆసక్తి ఉండదు. సత్కారాలు, సన్మానాలు గిట్టవు. వాటికి దూరంగా ఉంటారు. అలాటి ఉభయ సంప్రదాయాల్లోనూ నిష్ణాతులైన ఉత్తమ సంగీత విద్వాంసుడు వోలేటి వెంకటేశ్వర్లు.

**న నాదేన వినా గీతం**

**న నాదేన వినా స్వరం**

అసలు ఈ జగత్తే నాదాత్మకం.

మనిషి వెనకాలే నీడ ఎలా ఏర్పడుతుందో పాట వెనుక స్వరం కూడా అంతే!

**మాటకు ప్రాణం సత్యం.**

**పాటకు ప్రాణం స్వరం.**

ఉపాసనలో గాయత్రీ మంత్రజపానికి ఎటువంటి ఫలితమో నాదోపాసకుని స్వరగాయత్రి అటువంటి రససిద్ధినిస్తుంది.

సప్త స్వర సుందరులను మనసా, వాచా, కర్మాణా అనుష్టించిన నాదయోగి వోలేటి.

ఈమని శంకరశాస్త్రి, అల్లంరాజు సోమేశ్వర్రావు, వోలేటి, జానపద గాయనీమణులైన సీత, అనసూయ వంటి అనేక మంది కాకినాడలోని మునుగంటి వెంకట్రావు పంతులుగారి శిష్యరికంలో పెరిగినవారే. ఒక్కొక్కరిదీ ఒక్కొక్క శైలి. అందరి కంటే భిన్నమైన శైలి వోలేటిది.

ఆరోజుల్లో కాకినాడలోని 'శ్రీరామసమాజం'లో ఉచిత వసతి, భోజన సదుపాయాలతో సంగీతం నేర్పుతూ, వుండేవారు. పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ శిష్యులైన కృష్ణయ్యర్ బ్రిటీషుపాలనలో కాకినాడలో ఉద్యోగం చేయడం కోసం వచ్చివున్నారు. ఆకాలంలో మునుగంటి శ్రీరాములు పంతులు అనే సామాన్య గృహస్థు ఆయన శిష్యునిగాచేరి సంగీతం నేర్చుకోవడమే గాక 'శ్రీరామ సమాజం' పేరుతో ఒక పెద్ద భవనాన్ని నిర్మించి వందల సంఖ్యలో శిష్యులను తయారు చేశారు.



**ఉచిత సంగీత పాఠశాలతో కూడిన 125 సంవత్సరాల ఘన చరిత్రగల ప్రాచీన సంగీత సంస్థ 'శ్రీరామసమాజ భవనం', కాకినాడ**

పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ భార్యావియోగంతో బాధపడుతున్న సమయంలో శిష్యుడు కృష్ణయ్యర్ వినతి మీద కాకినాడ వచ్చి కొన్నాళ్లు వున్నారు.

ఆసమయంలో తన శిష్యుడైన శ్రీరాములు పంతులు సంగీతంపై మక్కువతో చేస్తున్న సేవను వివరించి – ఆయన నిర్మించిన 'శ్రీరామసమాజ' భవనానికి తీసుకువచ్చారు.

అక్కడవున్న సీతారాముల ప్రతిమలను చూసి ఆశువుగా పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్‌వారు 'బేగడ' రాగంలో 'అభిమాన మెన్నడు కలుగురామ' అన్న కృతిని రచించి రాముని ముందు పాడారని కథనం.



పట్నం సుబ్రహ్మణ్యయ్యరు ప్రశిష్యులు, శ్రీరామసమాజ స్థాపకులు మునుగంటి శ్రీరాములు పంతులు

వారిదత్తత కుమారులే మునుగంటి (మంగు) వెంకట్రావు పంతులుగారు. ఓలేటి గారి గురువు. కేవలం సంప్రదాయ సంగీతాన్నే కాకుండా ఇతర బాణీల పట్ల సదవగాహన కలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి మునుగంటి.



పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారిచే సన్మానింపబడి 'గాయకసార్వభౌమ' బిరుదు-'స్వర్ణకంకణ' ధారణ పొందిన మునుగంటి వెంకట్రావు పంతులుగారు.

గురువుగారైన మునుగంటి వెంకట్రావు పంతులుగారు హిందుస్థానీ అభిమాని. ఆయన వద్ద హెచ్చుసంఖ్యలో హిందుస్థానీ పెద్ద విద్వాంసుల ఎల్.పి.రికార్డులు వుండేవి. అవకాశం దొరికినప్పుడల్లా ఓలేటికి వాటిని వినిపించి ఆ విద్వాంసుల సంగీత శైలుల మీద వివరణలు యిచ్చేవారు.

ఇది ఓలేటిని ప్రభావ పరిచింది. దానికి తోడు... కాకినాడలోని సరస్వతీ గానసభలో ఆరోజుల్లో ప్రసిద్ధి చెందిన సంగీత విద్వాంసులెందరో దక్షిణాది నుంచి వచ్చి కచేరీలు చేసేవారు. ముఖ్యంగా హిందుస్థానీ సంగీత కచేరీలు కూడా బాగా జరిగేవి.

ప్రధానమైన మేళకర్తరాగాల్లో 2,3 కాలాల్లో అలంకారాలు, స్వర సహితంగా ఆకారంతో పాడించటం వెంకట్రావుగారి ప్రత్యేకత. ఈ సాధన వోలేటికి సంపూర్ణ స్వర జ్ఞానానికి బాట చూపింది.

పెద్ద పెద్ద వస్తాదుల గానం, వారి సంగీత ప్రభావం వోలేటి గారి మీద పడింది.

హిందుస్థానీ సంగీతంలో 'తాన్' సంప్రదాయానికి వశుడైన వోలేటి, సర్వ లఘువులో స్వర సంచారాలకు అలవాటు పడి తనదైన సొంత శైలిని ఏర్పరచుకున్నారు. ఇదో విశిష్టమైన బాణీ. (తాన్) ఆయన రాగాలాపనలో ఈ తాన్ శైలికి ప్రముఖ వయోలిన్ విద్వాంసులైన లాల్గుడి జయరామన్, ఎం.ఎస్.గోపాలకృష్ణన్ మొదలైనవారు ముచ్చట పడుతూ వాయించేవారు. వోలేటికి సహకరించడం అదృష్టంగా భావించేవారు.

వోలేటి గారి శిష్యరికంలో నేను నేర్చుకున్న ఎన్నో అపురూపమైన కీర్తనలు, కర్ణాటక సంగీత సంప్రదాయానికి వన్నె తెచ్చే అద్భుత రస గుళికలు.

వివిధ భారతిలో నేను ఎనౌన్సర్గా ఉండేవాణ్ణి. ఆయన ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో సంగీత శాఖకు ప్రొడ్యూసర్గా ఉంటూ భక్తిరంజని కార్యక్రమంలోనూ, యక్షగానాల రూపకల్పన లోనూ సంగీత రూపకాల నిర్వహణలోనూ ప్రముఖ పాత్ర వహించేవారు.

ముఖ్యంగా ఆయన ఇష్టపడి ఎంతో శ్రద్ధగా చేసిన కార్యక్రమం 'సంగీత శిక్షణ'. ఆ కార్యక్రమం ఆయనకు ప్రాణ సమానం. తెలుగువారి కంటే తమిళనాడు, కేరళ, కర్ణాటక ప్రాంతాలలోని ఉత్సాహవంతులైన సంగీత విద్యార్థులు, సభలు, సంస్థలు ఆసక్తితో ఈ కార్యక్రమం వింటూ కీర్తనలు నేర్చుకునేవారు.

వర్ణమైనా, కృతియైనా, రాగ భావం వచ్చేలా పాడాలనే లక్ష్యంగా సాగితే, మనోధర్మం బాగా అలవడుతుందనేవారు. అటువంటి మేరునగధీరుడైన వోలేటికి శిష్యుడవడం నా పుణ్య విశేషం.

ఉభయ సంగీత బాణీలలోనూ సమానమైన ప్రతిభ కలిగిన వోలేటి లాంటి విద్వాంసులు చాలా అరుదుగా ఉంటారు.

ఏయే రాగానికి ఏయే స్వరాలు జీవస్వరాలుగా ఉంటూ రాగ భావాన్ని వెంటనే స్ఫురింపజేస్తాయో ఆ స్వరాలతోనే రాగం ప్రారంభించడం ఆయనలోనిప్రత్యేకత, ఇది హిందుస్థానీ విద్వాంసులలో కనిపించే గుణం.

విజయవాడ ఆకాశవాణి కేంద్రం నుండి ప్రసారమయ్యే అనేక సంగీత రూపకాలు, యక్షగానాలు మరెన్నో వైవిధ్య భరితమైన అంశాలతోబాటు ప్రధానంగా ఆయన భక్తిరంజని కార్యక్రమం కోసం చేసిన 'ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు', సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు ఎనలేని కీర్తిని సంపాదించి పెట్టి, లక్షలాది శ్రోతలకు ఆనందాన్ని పంచాయి.

ఈనాటికీ అవి ప్రసారమవుతూనే ఉన్నాయి. గత శతాబ్దపు జ్ఞాపకాల దొంతరలో ఆకాశవాణి సంగీత వైభవానికి ముఖ్యకారకులలో వోలేటి, 'రజని'గా ప్రసిద్ధుడైన బాలాంత్రపు రజనీకాంతరావులు ప్రధానమైన వ్యక్తులు. 'భక్తిరంజని' కార్యక్రమాన్ని సృష్టించినది రజని. పెంచి పోషించి సంగీత గౌరవంతో ఆధ్యాత్మిక వాతావరణాన్నిచ్చి జనబాహుళ్యం చేసిన వోలేటి, బాలమురళీకృష్ణ, గోపాలరత్నం, వింజమూరి లక్ష్మి, ఎన్.సి.వి. జగన్నాథాచార్యులు మొదలగువారు. తూము నరసింహదాసు, భద్రాచల రామదాసు, ప్రయాగ రంగదాసు, నరసదాసు, నారాయణతీర్థుల తరంగాలు, హనుమాన్ చాలీసా, సూర్యస్తుతి మొదలైనవి 'భక్తి రంజని' స్థాయిని పెంచిన మధుర మనోజ్ఞమైన రచనలు. ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు దగ్గరుండి సాధన చేయించి విద్వాంసులు, పండితులూ, పామరులూ కూడా వినిమెచ్చుకునేలా పాడించిన ఘనత వోలేటికి చెందుతుంది.

ఆరోజుల్లో ఆకాశవాణి ట్రాన్స్క్రిప్షన్ సర్వీస్‌రికార్డ్స్ ద్వారా వోలేటి, గోపాలరత్నం కాంబినేషన్‌లో ఎన్నో లలిత గీతాలు రికార్డయి జనరంజకమయ్యాయి. వాటిలో అత్యంత ప్రజాదరణ పొందినవి 'మనసౌనే ఓ రాధా' అనే రజని గీతం. 'మరు నిమసము మనదో కాదో' (రజని), 'ఆశా! నా ప్రాణ సఖీ' (రజని), 'తలనిండ పూదండ' (దాశరథి) లాంటి లలిత గీతాలలో వోలేటి శృతిశుద్ధమైన కంఠంలోని ఒదుగులు విని తీరాలి. 'రంజని, పూర్వికళ్యాణి, బేగడ' వంటివి పాడుతూ హిందుస్థానీ, కర్ణాటక బాణీలు రెండూ మిళితమైన గమకాలకు వోలేటి పెట్టింది పేరు.

కర్ణాటక సంగీత కచేరీలలో ఓ బుద్ధ విగ్రహంలా కూర్చుని, యోగిలా మారిపోయి, అలసటనేది ఏమీలేకుండా అలవోకగా త్రిస్థాయిల్లోపాడుతూ చేసే స్వరసంచారాలు, ప్రక్కవాద్య కళాకారులనే కాదు, ఎదురుగా కూర్చుని వింటున్న విద్వాంసుల్ని సైతం ఆశ్చర్యానికి గురిచేస్తుండటం అందరికీ అనుభవైకవేద్యమే.

ఆయన దృష్టి సుస్వరం మీదనే వుండేది – స్వర దేవతలను దర్శిస్తూ గుక్క తిప్పుకోకుండా, సర్వ లఘువు స్వరాలతో ఆరోహణ, అవరోహణ క్రమంలో ఆకారంతో పాడే రాగాలాపనను అనుసరించడం వయోలిన్ వాయించే వారికి కష్టంగానే ఉండేది. వయోలిన్ విద్వాంసులందరికంటే ఒక్క ఎం.ఎస్.గోపాలకృష్ణన్ వోలేటి పాటకు దీటుగా వాయిస్తూ పూర్తి న్యాయం చేసేవారు.

వింటే వినండి! లేదా 'నా పాట నేను పాడుకుంటా'ననే ధోరణిలోనే ఉండేది ఆయన పాట. తన ఆత్మానందం కోసమే పాడేవారు. శ్రోతల స్థాయికి దిగిపోవడం లేదు. లోతుగా అధ్యయనంచేస్తూ, అర్థం చేసుకుంటూ వినే సంస్కారవంతమైన శ్రోతలకు ఆయన గానం ఓ మృష్టాన్న భోజనం. అనితర సాధ్యం కూడా.

మూడు దశాబ్దాల క్రితం జరిగిన సంగతి.

ప్రముఖ వైణికులు వీణ ఎస్.బాలచందర్ 22 మేళకర్త రాగాలాపై సోదాహరణ కార్యక్రమాలు తయారుచేసి మద్రాసు ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారం చేశారు. అందులో 'మేచ కల్యాణి' (65వ మేళకర్త) రాగంపై ఒక కార్యక్రమాన్ని వోలేటి సమర్పించారు.

మద్రాసు కేంద్రానికి నేనూ కలిసి వెళ్లాను. యిద్దరం కలిసి మూడు కీర్తనలు పాడాం. ఆ కార్యక్రమం విన్న బాలచందర్, 'వోలేటిగారూ! స్వరానికీ, స్వరస్థానానికీ వున్న అవినాభావ సంబంధాన్ని మీరు ఆవిష్కరించే విధానం ఎంతో బాగుంటుంది' అని కాసేపు ఆగి, 'ఇక్కడ చాలామంది విద్వాంసులకీ విషయంలో అవగాహన తక్కువే' అన్నారు తమిళంలో.

కడుపు నిండా తృప్తిగా తినటం, కమ్మని నిద్ర, మంద్రస్థాయిలో తనకు మాత్రమే వినిపించేలా ఉదయం వేళలో నాదశుద్ధితో పాడుకోవడం ఆయన దినచర్య.

రసహీనమైన లౌకిక విషయాల జోలికి ఏనాడూ వెళ్లేవారు కాదు. తన పాటకు పొంగిపోవడం, పరనిందతో ఇతర విద్వాంసులను విమర్శించడం ఏ మాత్రం ఎరగని విద్వాంసుడు. రెండు సంప్రదాయాల్లో నిష్ణాతుడై, సుస్వరంతో సునాదంతో నిండిన వోలేటి వెంకటేశ్వర్లు వంటి విద్వాంసులు చాలా అరుదుగా జన్మిస్తారు.

తెలుగుదేశంలో కంటే ఆయన విద్వత్తుకు తగిన గుర్తింపు తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలలోనే లభించింది. సత్కారాల కోసం, సన్మానాల కోసం, అవార్డుల కోసం, రివార్డుల కోసం ఎన్నడూ వెంపర్లాడేవారు కాదు.

**మల్లాది సూరిబాబు,** సెల్ : 9052765490

సుధాతరంగమ్ - 21

# వైణిక శిఖామణి చిట్టిబాబు

మోదుమూడి సుధాకర్

'నను పాలింపగ నడచివచ్చితివో' అంటూ కచేరీలో ప్రధానాంశాన్ని నేను మోహనరాగంలో పాడుతుండగా, హాలులోకి వీణాపాణియై చిరుమందహాసంతో నడచివచ్చారు 'వైణిక శిఖామణి' చిట్టిబాబుగారు.

వారిని చూడగానే ఒక్క క్షణం ఆశ్చర్యపోయాను నేను. ఎందుకంటే వారి కచేరి ప్రారంభం కావడానికి ఇంకా చాలా సమయముంది. కేవలం నా పాట వినడానికే ముందుగా వచ్చారు.


సుమారు ముప్పై అయిదేళ్ల క్రిందట, తాడేపల్లిగూడెంలో త్యాగరాజ గాన సభవారు ఒకేరోజు రెండు కచేరీలు ఏర్పాటు చేశారు. మొదటిగా వర్ధిష్ణు కళాకారుడినైన నా గాత్ర కచేరీ, అనంతరం, విశ్వవిఖ్యాత వీణ విద్వాంసులు చిట్టిబాబుగారి వీణ కచేరి.



మధ్యాహ్నమే అక్కడికి చేరుకున్న నన్ను సభా నిర్వాహకులు చిట్టిబాబుగారికి పరిచయం చేశారు. ఆయన ఏసీ సూట్లో ఉన్నారు. 'నువ్వు ఎక్కడ ఉన్నావని' అడిగారు నన్ను. ఆయన దిగిన హోటల్‌లోనే ఎదురు రూమ్‌లో నాకు ఏర్పాటు చేశారని చెప్పాను'. ఇంత వేసవిలో ఆ రూములో ఎలా ఉంటావు? సాయంత్రం పాడొద్దూ? వెంటనే ఇక్కడికి వచ్చేయమని' ఆదేశించారాయన! వచ్చే దాకా ఊరుకోలేదు. ఆయన సహృదయత అటువంటిది!

సాయంత్రం నా కచేరీ విని మైకులో నన్ను ఎంతో అభినందిస్తూ మాట్లాడి, యువతరంలోని గాయకులకు అవకాశమిచ్చి, ప్రోత్సహిస్తున్న ఆ సభను మెచ్చుకున్నారాయన!

వీణను సరస్వతీమాతగా కొలిచే వారాయన. నేను ఉద్యోగంలో చేరిన కొత్తలో ఒకసారి బెజవాడ రేడియో స్టేషన్‌కి రికార్డింగ్ కోసం వచ్చి స్టూడియోలో స్టాండుకు ఆచ్ఛాదన లేని, తీగె తెగిన వీణను చూసి కళ్లనీళ్ల పర్యంతం అయ్యారాయన! వెంటనే తన దగ్గర ఉన్న తీగెను ఆ వీణకు వేసి, తాను వేసుకున్న కాశ్మీరు పట్టు శాలువాను వీణకుకప్పితేగానీ ఆయన మనసు కుదుటపడలేదు.



చిట్టిబాబుగారి కచేరీలు ఎన్నో మార్లు ప్రత్యక్షంగా వేదికలమీద విని, ఆయనకు అభిమానినైన నాకు రూపంలోనే కాదు, మానసికంగా కూడా ఆయన ఎంత అందగాడో అప్పుడర్థమైంది.

ఏనాడూ తన వీణను పట్టుకోమని ఎవరికీ ఇచ్చేవారు కాదాయన. దానిని ప్రాణప్రదంగా చూసుకొనేవారు. రైలులో ప్రత్యేకించి, ఒక బెర్త్ 'వీణ' పేరుతో రిజర్వ్ చేసి ప్రయాణంలో ఆ వాద్యానికి సముచిత స్థానం ఇచ్చేవారు.

నా చిన్నప్పుడు బెజవాడ మేరీస్ స్టెల్లా మహిళా కళాశాలలో చిట్టిబాబుగారి సోదాహరణ కచేరీని 'స్పిక్‌మెకే' సంస్థ ఏర్పాటు చేసింది. విద్యార్థినులు కచేరీ వినకుండా, 'వీ వాంట్ వెడ్డింగ్ బెల్స్' అంటూ అరవటం మొదలెట్టారు. వెడ్డింగ్ బెల్స్ అనేది చిట్టిబాబుగారికి ప్రపంచ ఖ్యాతి తెచ్చి పెట్టిన పాశ్చాత్యబాణీ..

అయితే, కర్ణాటక సంగీతాన్ని పరిచయం చేయాలనేది ప్రధానోద్దేశ్యం కనుక, చిట్టిబాబుగారు కచేరీ ఆపివేసి, ముందు వరుసలో నుంచొని అరుస్తున్న ఒక విద్యార్థినిని వేదికపైకి పిలిచారు. ఆమె వచ్చింది 'తల్లీ! నీకెన్నేళ్లు?' అని అడిగారు. ఆ అమ్మాయి, 'పద్దెనిమిది' అని సమాధానం చెప్పింది. 'నీకింకా వెడ్డింగ్ కి చాలా టైముందికానీ అసలు 'స్పిక్‌మెకే' అంటే ఏమిటో చెప్పు? అని అడిగారు. ఆ అమ్మాయి తెల్లమొఖం వేసింది.

# సంగీత పరిణామములు-వాగ్గేయకారుల రచనాశిల్ప సౌందర్యములు
# భారతీయ సంగీతము - ఆదిమూలము - సామవేదము

వేదయుగం నుండి – మనభారతదేశంలో 'సంగీతం' వున్నట్లుగా తెలుస్తోంది. గానము చేయబడిన వేదమంత్రములు 'సామములు'. సామములు కల్గినది 'సామవేదము'. వేదగానమును మొదట ఆర్చిక, గాథిక, సామిక విధానములో గానంచేసేవారు. అనగా మొదటి దశలో ఒకేస్వరములో పాడేవారు. కొంతకాలము తరువాత రెండు స్వరములలో – అనగా ఉచ్చస్వరము (వైస్వరము)లోను, క్రిందస్వరములోను పాడేవారు. కొంతకాలం తరువాత – మూడుస్వరములలో పాడేవారు. యీ విధానము కొన్ని వందల సంవత్సరముల తరువాత –4 స్వరములు –5,6,7 స్వరములు వచ్చిన తరువాత 'గ్రామములు' ఏర్పడినవి. అనగా కొన్ని కుటుంబములు కలసి ఒక గ్రామము / పల్లెగా చెప్పిన విధంగా – కొన్ని స్వరముల సముదాయాన్ని 'గ్రామము' అంటారు. కాలక్రమములో యివియే మూర్ఛనలు, జాతులుగా వృద్ధిపొంది – జాతులు మొదట జాతిరాగములుగాను – తరువాత స్వతంత్రములైన 'రాగములు'గా స్వరూపమును సంతరించుకున్నాయి.

క్రీస్తుశకము 1-2 శతాబ్దముల కాలానికే భారతదేశంలోని 'సంగీతము సుసంపన్నముగానున్నట్లు మనకు 'భరతుడు' రచించిన 'నాట్యశాస్త్రము' అను లక్షణగ్రంథము వలన తెలుస్తోంది. 'తూర్యత్రయం' అనగా నృత్త, గీత, వాద్యములు –యీమూడును కలసివున్నదే'సంగీతము' అని వ్యవహరించేరు.

క్రీ.శ.1-2 శతాబ్దల నుండి సుమారు 10-11 శతాబ్దముల వరకును భారతదేశమందలి సంగీతసంప్రదాయము 'సామవేదము' మూలాధారముగాను – భరతుని 'నాట్యశాస్త్రము' తొలి సంగీత శాస్త్ర లక్షణ గ్రంథముగా – ఆధారములతో క్రమంగా రాగవ్యవస్థ వృద్ధి పొందుతూ వచ్చింది. నారదుడు – 'సంగీత మకరందము', మతంగుడు 'బృహద్దేశి' అను లక్షణ గ్రంథములు రచించేరు. యింకా అనేకమంది లక్షణకారులు సంగీతంలో వస్తూ వున్న పరిణామదశలను, వారి వారి కాలముల యందు రచించబడిన సంగీత రచనలను గురించియు గ్రంథస్థము చేస్తూ వచ్చేరు. సంగీత రచనలు చేసే వారిని – 'వాగ్గేయకారులు' అంటారు. లక్షణకారులు కూడా 'వాగ్గేయకారులే!' లక్ష్యము (Practical) వచ్చిన తరువాతనే – దాని గురించి వివరములను తెలుపునది శాస్త్రము Theory చెప్పబడుతుంది. ఏ శాస్త్రమందైననూ యిదే పద్ధతి గనుక లక్ష్యము ఆధారంగా – లక్షణము నిరూపించబడుతుంది. యిది క్రమంగా కాలాను గుణంగా మార్పులు చేర్పులు చెందుతూ వుంటుంది. ఒక కాలమందు ఆమోదయోగ్యమైనది – మరియొక కాలమందు ఆమోదయోగ్యము కాకపోవచ్చును. పండిత జన ఆమోదయోగ్య మైనది – జనసామాన్యమునకు నచ్చక పోవచ్చును. సంగీత శాస్త్రనియమములు పునాదులపై నిర్మించబడిన సంగీత రచనలు జీవనదులవలె కలకాలం జీవిస్తూనే వుంటాయి. వీటి ఆధారములతో వేలసంవత్సరముల తరువాత కూడా సంగీత రచనలు పునర్జీవింపజేసే అవకాశములుంటాయి. అదేవిధంగా – తాత్కాలికా నందం కోసం, సామాన్య జనానీకం కోసం చేసిన రచనలలో సంగీతం యొక్క స్థాయి చాలా పరిమితం గనుక – వీటిలో ప్రతిభచూపే అవకాశములుండవు.

## గాంధర్వవేదము – గాంధర్వవిద్య

సంగీతమును 'గాంధర్వవేదము' అంటారు. యీవిద్య 'గాంధర్వ విద్య'గా వ్యవహారము. క్రీ.శ. 10-11 శతాబ్దముల వరకు ఏకైక

---

'మీరంతా విద్యార్థినులు అన్ని విషయాలూ తెలుసుకోవాలి. సంగీతం అనేది కూడా ఒక విద్య. ఆ విద్యను మీకు పరిచయం చేసేందుకే ఈ 'SPIC MACAY'(Society for the Promotion of Indian Classical Music And Culture Amongst Youth) సంస్థని భారత ప్రభుత్వం తీసుకువచ్చింది. కాబట్టి నేను చెప్పే మాటలు, వాయించే కర్నాటక సంగీతము శ్రద్ధగా ఒక గంట వింటే, చివరలో మీరడిగినవన్నీ వినిపిస్తాను అని చెప్పారు.

విద్యార్థినులంతా నిశ్శబ్దంగా కూర్చొని.. చిట్టిబాబుగారు సంగీతం గురించి , వీణా వాద్యం గురించి చెప్పిన వివరణ శ్రద్ధగా విన్నారు. సురటి రాగంలో ఆయన వినిపించిన 'గీతార్థము' కీర్తనను ఆసక్తిగా ఆలకించారు. వివరణ వినడం వల్ల ఆనాడు వారు వీణావాద్యాన్ని ఎంతగానో ఆస్వాదించగలిగారు.

చిట్టిబాబుగారు చివరలో వారికి 'వెడ్డింగ్ బెల్స్', 'కొమ్మలో కోయిల' తదితర లలిత సంగీతాంశాలను వినిపించి, వీనులకు విందు చేశారు.

కర్ణాటక సంగీతాన్ని తపస్సుగా సాధన చేసినవారు ప్రపంచంలో ఏ రకమైన సంగీతాన్నైనా అవలీలగా పలికించగలరని నిరూపించారు చిట్టిబాబుగారు.

ఆయన ఆంధ్రులకే కాదు. భారతదేశానికే గర్వకారకులైన వైణిక సార్వభౌములు!

భారతంలో ఒకే సంప్రదాయంలో సాగుతూవున్న యీ 'భారతీయ సంగీతం' తరువాత 2 శతాబ్దములు కాలం తురుష్కుల దండయాత్రల వలన ఛిన్నాభిన్నమైనది. అనేకమంది పండితులు, విద్వాంసులు హత్యలుచేయబడినారు. వారి స్వహస్త లిఖితములైన తాళపత్రగ్రంధములు నాశనం చెయ్యబడినాయి. మిగిలిన అతి కొద్దిమంది విద్వాంసులు 'బ్రతుకు జీవుడా!' అని తలోదిక్కుకు పారిపోయి రాజులను ఆశ్రయించేరు. ఈరెండు శతాబ్దములకాలం 'సంగీతంలో 'చీకటి రోజులు' Dark Daysగా చెప్పబడింది. తరువాత జరిగిన అనేక రాజకీయ పరిణామములలో వింధ్య పర్వతములకు పైనను హిమాలయ ప్రాంతం-సరిహద్దుల మధ్యను గల సంగీతం తురుష్క- మ్లేచ్ఛులచే ప్రభావితమై, సంకీర్ణమైన **'హిందూస్థానీ సంగీతం'**గా ఆవిర్భవించుట జరిగింది. వింధ్య పర్వతములు ఉత్తర సరిహద్దుగా – దక్షిణ భారతంలోని ప్రాంతంలో **'కర్ణాటక సంగీతం'** ఆవిర్భవించినది. దక్షిణ భారతమును ప్రాచీన కాలంలో 'పంచద్రావిడము' అని వ్యవహరించేరు. యిక్కడ 5 భాషా ప్రాంతాలున్నాయి. 1. ఆంధ్రదేశము=భాష=తెనుగు, 2. కర్ణాటక= కన్నడం, 3. తమిళప్రాంతం=తమిళం/అరవం, 4. మళయాళ ప్రాంతం = మళయాళీ; 5. మహారాష్ట్ర= మహారాష్ట్రి, యీఐదు ప్రాంతములకు చెందినది, 5 భాషలకు చెందిన 'సంగీతము' 'కర్ణాటక సంగీతము' ఆవిర్భావము జరిగినది, భరతుని నాట్యశాస్త్రం ఆధారంగా – మూల కందము యొక్క పిలకలను (మొలకలు) అనేక వందలమంది వాగ్గేయకారులు తమసంగీత జీవజలం పోసి – పునర్జన్మను ప్రసాదించేరు. వారందరును చిరస్మరణీయులు. మానవులకు భగవంతుడిచ్చిన గొప్ప వరము 'సంగీతము'. సంగీతమే భగవంతుడు. భగవంతుడే సంగీతము.

## భారతీయ సంగీతము – విశిష్టత

ప్రపంచ సంగీత రీతులన్నిటిలోనూ – భారతీయ సంగీతము విశిష్టమైనది – రాగమయము. రాగములేని భారతీయ సంగీతం లేదు. మరి ఏయితర సంగీత పద్ధతిలోనూ – యింతటి విస్తారమైన రాగపద్ధతి లేదు, రాగము ఒక జీవనది. నిత్యనూతనమై – శ్రోతల హృదయాన్ని రంజింపజేసే శక్తి కలది. గాయకునికి ఆత్మా నందాన్నిస్తుంది. **'రాగము'** పదమునకు అనేక అర్థాలున్నాయి. రాగము = కోరిక, రంగు, మనోభావముల కల్పన = మనోధర్మము రాగానికి **రంగు** చెప్పబడింది. అనేకభావములు, రసములు వ్యక్తము చేయగల్గిన – అనేక రాగాలున్నాయి.

**శ్లో॥ 'యోసౌ ధ్వని విశేషస్తు స్వరవర్ణ విభూషితః**
**రంజకో జన చిత్తానాం సరాగ కథితో బుధైః' ॥**

స్వర వర్ణములచేత అలంకరించబడి, వినువారి చిత్తమును రంజింపజేయు ధ్వని విశేషము **రాగము.** ప్రపంచ సంగీత పద్ధతులన్నింటి కంటె భారతీయ సంగీత వ్యవస్థ విశిష్టమైనది యగుటకు కారణము యీ 'రాగవ్యవస్థ'యే!! వట వృక్షమువలె యిది చాలా బలమైనది – విశాలమైనదియేగాక – యిది వృద్ధి చెందుతూనే వుంటుంది. 'సప్తస్వర సుందరులైన రాగదేవత'లను ఆరాధించమని త్యాగరాజు మనకు చెప్పేరు. రాగశరీరంలో అనేకమైన భాగములు, విభాగములున్నాయి. సూక్ష్మములైన శ్రుతులు= సున్నితమైన, సన్నని నరములు; దృఢమైన ఎముకలు= సప్తస్వరములు; గమకములే కండరములు; రంజక ప్రయోగములే అంగములు; రసభావములే నాడీమండలము; గుండె చప్పుళ్లే – లయగతులు. యిటువంటి నాదశరీరముగల రాగదేవతను ఆరాధించిన ధన్యజీవులే-నాదయోగులు!!!

**'స్వరములారున్నొకటి గంటలు – దుర-నయ- దేశ్యముత్రిగుణము నిరతగతి శరములురా-సరససంగతి సందర్భము గల గిరములురా'!**

శ్రీరామచంద్రుని కోదండము – సాక్షాత్తు రాగదేవతా స్వరూపము. (త్యాగరాజు)

ఒక వాగ్గేయకారుడు భక్తితో రాగమును ఆరాధించుసమయంలో – అతని హృదయస్పందన, రాగలయాన్వితమై – సంగీతరచనా స్వరూపంలో అతని గాత్రమునుండి వెలువడుతుంది. గీతము, స్వరజతి, వర్ణము, కీర్తన, కృతి, రాగమాలిక, పదం, జావళి, తిల్లానా, అష్టపది, తరంగం, యక్షగానములు, హరికథలు– యివి అన్నియు రాగదేవతా స్వరూపాలైన వివిధ ప్రక్రియలు. వీనిని రచించిన వారిని 'వాగ్గేయకారులు' అంటారు. మన సంగీత భాండాగారంలో వందల మంది వాగ్గేయకారులు – వేలకొలది తమ సంగీత రచనలను భద్రంచేసేరు. నేడు వారి రచనలను మనము పాడుకొంటున్నాం! (వాడుకొంటున్నాం) వాగ్గేయకారుల ఉత్సవముల సందర్భంగా వారిని స్మరించుకొనుట మనకర్తవ్యం!

క్రీ.శ. 12వ శతాబ్దమందు శార్ఙ్గదేవుడు తన 'సంగీతరత్నాకర' గ్రంధంలో 'వాగ్గేయకారుని'కి యీవిధంగా నిర్వచనం యిచ్చేరు.

**శ్లో॥ వాఙ్మాతు రుచ్యతే గేయం ధాతురిత్యభిధీయతే।**
**వాచం గేయం చ కురుతే యః స వాగ్గేయకారకః ॥**

యీకాలంలో గేయము=పాట అనే అర్థంతో వాడు తున్నారు. కాని సంగీతరత్నాకరంలోని యీశ్లోకమునకు శార్ఙ్గదేవుడు చెప్పిన అర్థం = సంగీత రచనలో భాషాపదములు = సాహిత్యం

సంగీత స్వరముల కూర్పు = 'సరిగమ'ల కూర్పు వుంటాయి. యీ సాహిత్యము=మాతువు=మాటల కూర్పు = 'వాక్కు' సంగీతస్వరముల కూర్పు/ అమరిక = ధాతువు= 'గేయము'గా చెప్పబడినది. వాక్కు+గేయము=మాతువు+ధాతువులు రెండింటినీ చేయగల ప్రతిభగలవాడు= 'వాగ్గేయకారుడు' అని నిర్వచనము యియ్యబడినది.

**శ్లో॥ శబ్దాను శాసన జ్ఞాన మభిదాన ప్రవీణతా**
**ఛన్దః ప్రభేద వేదిత్య మలంకారేషు కౌశలమ్॥**

సంస్కృతం, దేశభాషలయొక్క వ్యాకరణ, ఛందోనియమములు

ఎరిగిన వారే-దేశభాషలలో కూడా రచనలు చేయగలరు.

సుశబ్ద- అపశబ్దముల వివేచన; నవరసముల యొక్క పరిజ్ఞానము; నృత్త - గీత- వాద్యములందు నేర్పు, అవగాహన; మార్గ - దేశీయతాళముల పరిజ్ఞానము; గాన పద్ధతిలో 'కాకువు' అనగా 'ఏస' ఎరిగి వుండవలెను.

ఏస అనుపదము భాషకు సంబంధించినది కాదు. ఏరాగంలో - ఏ స్వరమును - ఏవిధంగా పట్టవలెనో - దానిని - 'ఏస' / కాకువు అంటారు.

వాగ్గేయకారుడు - దేశము, ప్రాంతము, భాష, కాకువు (ఏస) కు తగినట్లుగా రాగమును ఎంచుకోవాలి.

విషయపరిజ్ఞానం,వెంటనే గ్రహించగలిగే శక్తి-యివి నవనవోన్మేషంగా వుండాలి. దీనినే 'ప్రతిభ' అంటారు.

'బాణోచ్ఛిష్టం జగత్సర్వం'-సంస్కృతకవి బాణుడు చెప్పిన విధంగా - తాను చేసిన రచనలు యితరులకు అనుసరణీయంగా - మార్గదర్శకంగా వుండాలి. కాని - తాను యితరులను అనుసరించరాదు. అనగా స్వంత పరిజ్ఞానంతోనే రచనలను చేయవలెను. అంతేగాక వానిని తాను గానము చేసి-యితరులను రంజింపజేయాలి. అన్ని విధములైన రచనా ప్రక్రియలను చేయగలిగిన వాగ్గేయకారుడు - 'ఉత్తమ వాగ్గేయకారు'నిగా చెప్పబడుచున్నాడు. యీ విధంగా వాగ్గేయకారునికుండవలసిన లక్షణములు చెప్పబడినవి. సుమారు 16వ శతాబ్దములో 'బయకారుడు' అనే పదము 'వాగ్గేయకారునికి' పర్యాయపదముగా వ్యవహారంలోకి వచ్చింది. విజయనగర మహా సామ్రాజ్యమేలిన ప్రౌఢదేవరాయలు - ॥ - అరుణ గిరినాథరు / గౌడడిండిమభట్టును సంగీత వివాదమందు ఓడించి - కనకాభిషేకమందిన శ్రీనాధుని కాలంలో -యీరాయుల ఆస్థాన 'బయకారుడు'గా అభినవభరతాచార్య' చతురకల్లీ నాధుడును, శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో - అభినవభరతాచార్య - బండారు లక్ష్మీనారాయణ, అచ్యుతదేవరాయలకాలంలో 'అభినవ భరతాచార్య' రామామాత్యుడును రాయబయకారులుగానున్నారు. ఆకాలమందు రాజుల ఆస్థానములందు-సంగీత చర్చలు,గోష్ఠులు, సంగీతపరమైనవి వాదములు మొదలైనవి జరుగుతూ వుండేవి. యీ సమయంలో వానిలో పాల్గొనుట, సవాలు చేయుట, తీర్పులు చెప్పట, సన్మానములు చేయుట, యితరప్రాంతములనుండి ప్రతినిధులు, రాజముఖ్యులు వచ్చినప్పుడు స్వాగత నృత్య గీతాదులతో ఆహ్వానించుటకు కైవారములు మొదలైన రచనలు చేయుటకు సాధికారతగలవారిని 'రాయ-బయకారులు' అనగా రాయలచే (రాజుచే) నియమించబడిన (Appointed) వాగ్గేయకారునిగా భావించవచ్చును (వే.రా.ల) 'ఉభయకారులు' (ధాతు=మాతు) అను పదమే - కాలక్రమంలో అపభ్రంశమై 'బయకార' పదము వ్యవహారములోనికి వచ్చినట్లు కూడా అభిప్రాయము గలదు ఏదిఏమైనా లక్షణకారుడు, బయకారుడు, రాయబయకారుడు, వాగ్గేయకారునికి ధాతు=మాతువుల కల్పనలో ప్రతిభవుండుట అవసరము.

రాగదేవతా స్వరూపములను సంగీతరచనలలో ప్రతిష్ఠించి, ఆరాధించిన అనేకవందలమంది వాగ్గేయకారులు - వేలకొలదిగా ఆ రచనలను మనకు అందించేరు. గీతము, స్వరపల్లవి, స్వరజతి, వర్ణము, కీర్తన, కృతి, పదం, జావళి, అష్టపది, తరంగం, తిల్లానా, రాగమాలిక, యక్షగానములు, హరికథ - యీరచనలన్ని రాగస్వరూపాలే!! భూషణాలంకారములు, శక్త్యాయుధములు, రూపభేదములతో అనేకమంది దేవతా స్వరూపములున్నట్లే - సంగీత రచనల యొక్క స్వరూపములు-అంగభేదములు - అందలిరాగ శక్తులు కూడా భిన్నంగా వుంటాయి. వాగ్గేయకారు లందరూ చిరస్మరణీయులే! భారతీయ సంగీత ప్రాచీన రచనా మూలములను మనకందించిన వాగ్గేయకారులును, మధ్యయుగమందలి వాగ్గేయకారులు మెరుగులు దిద్ది - వుత్తమ సంగీత కళారూపములుగా అందించిన విధానమును - మనసంగీత సంప్రదాయము దేశాంతరములయందు కూడా అడుగులు వేస్తూవున్న యీ ఆధునికయుగమందలి వాగ్గేయకారులను, స్మరించుకొని - వారి రచనలు గానము చేయుట, వినుటకు యీ **'వాగ్గేయకార మహోత్సవములు'** అందరికీ అవకాశమును కల్పిస్తున్నాయి. **- వేమూరి రామలక్ష్మి, సెల్ : 9701486050**

## మనవి

**గానకళ చందా ముగిసిన వెంటనే**

**పునరుద్ధరణ చేసి సహకరించగలరు.**

**ఎమ్.ఓ. ద్వారా చందా చెల్లించవచ్చును.**

**సంవత్సర చందా రూ.500/- దయచేసి**

**చెక్కులు పంపవద్దు.**

**ప్రస్తుత బ్యాంకు వివరాలు**

**Name : M.Venkatarao,**

**S.B.అక్కౌంటు నం: 018310011005838**

**ఆంధ్రాబ్యాంక్, సినిమారోడ్ బ్రాంచ్, కాకినాడ-1.**

**IFSC Code : ANDB0000183**

# హిందుస్థానీ సంగీత పద్ధతి ధ్రుపద్

ఈ సంచికలో మనం హిందుస్థానీ సంగీత పద్ధతిలోని రచనల్లో 'ధ్రుపద్' గురించి కొన్ని వివరాలు చెప్పుకుందాం. దీనితో బాటు 'ఆలాప్' ఏవిధంగా నేర్పబడుతుందో గమనిద్దాం.

**ధ్రుపద్ :** దీనినే 'ధ్రువపద్' అని కూడ పిలుస్తారు.

హిందూస్థానీ సంగీత రచనలన్నింటిలో ప్రాచీనరచనల్లో ముఖ్యమైనది ధ్రుపద్.

ముఖ్యంగా ఈనాటికీ ఈ రచనను గానం చేసేవారు ఉన్నారు అంటే అది భారతప్రభుత్వం యొక్క సేవ అని చెప్పి తీరాలి.

కొన్ని దశాబ్దాల క్రితం ఈ రచన అంతరించి పోయే పరిస్థితి ఏర్పడింది. అప్పుడు కేంద్ర సంగీత నాటక అకాడమీ వారు చొరవతీసుకుని 'గురుకులం' వలె ఏర్పరచి విద్యార్థులకు Scholarships తో ఈ 'ధ్రుపద్' అనే సంగీతరచనలను నేర్చుకునే అవకాశాన్ని ఏర్పరచి, 'ధ్రుపద్'లు కనుమరుగు కాకుండా రక్షించారు. ఆ తరువాతి కాలంలో ఆ ఉపకారవేతనాన్ని పొందిన విద్యార్థులు అద్భుతమైన ధ్రుపద్ కళాకారులుగ వారివారి స్వంత సంగీత పాఠశాలలను ప్రారంభించి, ఇతోధితంగా విద్యార్థులను ధ్రుపద్ పాడడంలో తయారు చేయడం, ఆ 'ధ్రుపద్' పరంపర ఇంక ఎటువంటి ప్రమాదం లేకుండా తరతరాలకు ముందుకు సాగడం సరస్వతీదేవి యొక్క అనుగ్రహమని చెప్పాలి.

ఈనాడు హిందుస్థానీ సంగీత కళాకారులు ప్రధానంగా 2రకాలుగ వున్నారు. ధ్రుపద్ గాయకులు, ఖయాల్‌గాయకులు / గాయనీమణులు. ధ్రుపద్ ఎంతో గంభీరమైన బాణీతో రుద్రవీణా వాదనంపైగాని, పురుషగాత్రంతో గాని ప్రదర్శించబడుతుంది.

ముఘలాయి చక్రవర్తులు ధ్రుపద్‌లను పోషించారు. ఈ రచన వారి ఆస్థానాల్లో ఎక్కువగా ప్రదర్శించబడిందని తెలుస్తోంది.

దీర్ఘమైన శ్వాస, Vigorous Presentation అవసరమవ్వడం వల్ల ఈ రచనను పురుషులు గానం చేస్తారు.

ధ్రుపద్ గానాన్ని అత్యద్భుతంగా పాడే ప్రముఖులలోడాగర్ బ్రదర్స్, గుండేచా సోదరులు ముఖ్యులు.

ధ్రుపద్ యొక్క రచనను దిగున్ (2వకాలం), తిగున్, చౌగున్‌లతో పాడతారు.

దీనికి ప్రక్క వాద్యాలుగ పఖాబాజ్, మృదంగ్ గాని లయ వాద్యాలుగ వినియోగబడతాయి.

తరువాయి సంచికలలో ధ్రుపద్ యొక్క స్వరలిపి (Notation) ని గమనిద్దాం.

**ఆలాప్ :** మనోధర్మ సంగీతంలో అతి ముఖ్యమైన అంశం 'ఆలాప్'. దీనిని మనం మన కర్ణాటకసంగీత పద్ధతిలోని 'రాగాలాపన'గా చెప్పుకోవచ్చు.

ఐతే మన రాగాలాపన చేసే విధానానికి హిందుస్థానీ సంగీత విద్వాంసులు చేసే పద్ధతికి వ్యత్యాసం వుంది. ఎలా? గమనిద్దాం.

కర్ణాటక సంగీత సంప్రదాయంలో కచేరీలో సాధారణంగా 3రకాలుగ ఆలాపనవిన్పిస్తూవుంటుంది.

ఏదైనా రచనకు ముందు క్లుప్తంగా ఆ రచన రచింపబడిన రాగాన్ని క్లుప్తంగా ఆలాపించడం.

ఒక కచేరీలో Sub-main (ఉప ప్రధాన అంశం) ముందు రాగాన్ని ఆలపించడం (ప్రదర్శించడం)

ప్రధాన అంశంగా కృతిని గాని, రాగం తానం – పల్లవిని గాని తీసుకున్నప్పుడు విస్తృతంగా రాగాలాపన చేయడం.

ఈ మూడు రకాల్లో రాగాన్ని పూర్తిగా పాడి లేదా వాయించి, రచన పాడడం లేదా వాయించడం మన కర్ణాటక సంగీత కచ్చేరీ సంప్రదాయం.

హిందుస్థానీ రాగాలను 'ఆలాప్' ద్వారా ఏవిధంగా పాడతారో గమనిద్దాం.

ప్రతి రచన ప్రారంభించేటప్పుడు చిన్న ఆలాప్ పాడి 'ముఖ్యమైన ప్రయోగాన్ని 'పకడ్' అనే పేరుతో మొదలుపెట్టడం సంప్రదాయం. అది ఒక నిమిషం లోపు నిడివి కలదైవుంటుంది.

సంగీత రచన ప్రారంభిస్తారు. 'స్థాయి అనే పేరుతో పిలవబడే 'పల్లవి'తో

పూర్తిగ 'స్థాయి' (పల్లవి) పాడాక, ఈ క్రింద పేర్కొనబడినట్టు సాగుతుంది 'ఆలాప్'.

స్థాయీ (పల్లవి) కొన్ని పదాలుపాడి ఆపడం

ఆలాప్ (ఉదా : కళ్యాణ్ (మనకళ్యాణి))

సా ; ; ; ; దీర్ఘంగా

నీ ——— దీర్ఘంగా

ధా పా —— దీర్ఘంగా

మాధానీ — ధ , ధానీ – ధ

ధానీ సా ||

ఆలాప్ : సానీ ఽఽఽ ధా,

ఽ గుర్తు దీర్ఘానికి వాడతారు.

ధానీ ఽఽఽఽ ధ, ధా ధా ఽఽఽఽ పా– దీర్ఘం

మానీ ఽఽఽఽఽఽ ధా, ధానీ మానీ ధా,

ధానీ ఽఽఽఽ రే, ధానీ ఽఽఽ ధ సా–

తిరిగి పల్లవి (స్థాయీ) 2 పదాలు పాడడం.

# ఓలేటి 'సంగీత శిక్షణ'

మల్లాది సూరిబాబు

## కోదండరామం-భజామి - కోకిల ప్రియ-ఆది (దీక్షితర్)

మా, దా, దా సనిదపమా । ; ; ; ; । మగప మగరి సా॥

కో దం డ రా మం। ;గపామా, । భ .జా . . . మి

అనిశం

మా,ధా, దా స నిదపమా । ; మపదమపా । మగపమగరిసా॥

కో దం డ రా . . .మం అ ని .శం. భ .జా. . . మి

మా,దా,దాసనిదా స ని ద ప। మా మపదమపమ।

కో దండరా. . .మం. . . . . అ ని .శం . .

మ గ ప మ గ రి సా॥

భ . జా . . . మి

; సా రి సా; రీ గా మా ।; మా గ ప మా।; మ ప మ గ రి సా॥

కో కి లా ర వ . జా . న కీ ర . మ . ణం

"; సా, రి సా, రి గా మా ; ।; ద ని స ని ద ప। మా ప మ గ రీ సా॥

కో కి లా . . . జా న . కీ . ర మ ణం॥

కోదండరామం అనిశం భజామి॥

కోకిలారవ. ద ని స ని ద ప దా ప మ పా మగ ప మ గ రి సా

జా . . . న . కీ ర . మ . ణం

కోదండరామం అనిశం భజామి॥

---

ఈ విధంగా మొదటి ఆలాప్‌లోమంద్రస్థాయి నుండి ఆధార (మధ్యస్థాయి) షడ్జం వరకూ పాడగా, 2వ ఆలాప్‌లో మధ్యస్థాయి రిషభం ప్రవేశపెట్టబడుతుంది.

కర్ణాటక సంగీతం రాగం అంతా పూర్తిగా (నిడివి ఎంతైనా) Sub-main లోగాని, Main లోగాని పాడబడగా, హిందూస్థానీ సంగీతపద్ధతిలో వేర్వేరు ఆలాప్‌లు Stages వారీగా, ఒక్కొక్క స్వరాన్ని ప్రవేశపెడ్తూ, మధ్యమధ్యలో స్థాయీ (పల్లవి) పాడబడుతుంది.

కర్ణాటక సంగీతంలో ఆలాపనసమయంలో లయవాద్యం వాయించబడదు.

హిందూస్థానీ సంగీత పద్ధతిలో 'ఆలాప్' తబలా ప్రక్కవాద్యంతో నడుస్తుంది. ప్రతి ఆలాప్ సరిగ్గా తాళంలో ఏ క్రియలో పల్లవి ప్రారంభించి పాడబడుతుందో, అక్కడ వరకూ పాడబడి, పల్లవిని ప్రారంభించడంతో ముగుస్తుంది.

ఈ విధంగా ఒక్కొక్క స్వరాన్ని ప్రవేశపెట్టి, తారస్థాయి షడ్జం వరకూ వచ్చాక, అంతరా (చరణం) తీసుకొని, పూర్తిగా పాడతారు.

తిరిగి తారస్థాయిలో ఒక్కొక్క స్వరాన్ని ప్రవేశపెట్టేటప్పుడు 'ఆలాప్'లు వేర్వేరు Stages లో పాడి, మధ్యమధ్య చరణంలోని పదాలు పాడతారు.

(ఆలాప్‌ల గురించిన మరికొన్ని విశేషాలు తరువాతి సంచికలో)

**ప్రణామాలు :** నా వ్యాసాలను చదివి నాకు ఫోన్‌లో, మేసేజ్‌ల ద్వారా ఆశీర్వదిస్తున్న పెద్దలందరికీ, 'గానకళ' పెద్దలకు ప్రణామాలు.

**-ప్రొఫెసర్ ద్వారం లక్ష్మి, సెల్ : 9290457296**

# సంగీతము - కళలు

శ్రీకుప్పా శ్రీనివాసశాస్త్రి, విద్యాప్రవీణ, శిక్షాశాస్త్రి, పి.ఓ.యల్.

**ఆంగికం భువనం యస్య వాచికం సర్వవాఙ్మయమ్।**
**ఆహార్యం సూర్యచన్ద్రాదితం వన్దే సాత్వికం శివమ్॥**

పృథివ్యాది పంచభూతములు, సూర్యచంద్రులు, సృష్టికారణమగు యజ్ఞకర్త, భోక్త అయిన అష్టమూర్తులతో ఈ జగత్తును ధరించి ఆనంద తాండవ నాట్యమాడే నటరాజమూర్తికి నమస్కారము.

**కళలు – సంగీతము :** లోకదృష్టిలో – కళలు మనమనస్సులను రంజింపజేసేవి అనీ, నాట్యం, నాటకం వంటివి వినోద సాధనములనీ ప్రజలు అనుకొంటారు. అయితే యధార్ధముగా అవి అన్నీ రసప్రధానములై చిట్టచివరకు ఆనందాన్ని కల్గించేవి కాబట్టి కళల పరమ ప్రయోజనం 'ఆనందం'. అనగా 'రసోవైసః' అనే బ్రహ్మానందం. కళలన్నీ బ్రహ్మానంద సంధాయకములు కావాలి. అందుచేతనే కళలకు పారమార్ధిక ప్రయోజనాన్ని కల్గించేదిగా ఎంతో ప్రాధాన్యమున్నది. మానవ జన్మమెత్తినందుకు ఈ జీవునకు సార్ధకతను చేర్చే సాధనములను పరిశీలించగా సంగీతము వానిలో కవులలో కాళిదాసు వలె హృద్యము, అనవద్యము, అనుభవైక వేద్యముగూడ. నాదతుంబురాదులు మొదలు ఆంజనేయుని వరకు అందరూ సంగీతామృత సాధనలో తాము తరించి లోకాన్ని తరింపజేసిన వారే.

సంగీతము నాద ప్రధానమైనది. అనుభూతిని కలుగజేసేది కూడా. శ్రవణాది నవవిధ భక్తులలో ప్రధానమైన కీర్తనము' సంగీతాశ్రితము. అందుకనే శ్రీ త్యాగరాజ మహర్షి "సంగీత జ్ఞానము, భక్తివినా సన్మార్గము గలదే", అని ప్రశ్నించారు. అంతేకాదు 'మోక్ష సాధన సామగ్ర్యాం భక్తి రేవ గరీయసీ' అని నారదభక్తి సూత్రము వివరించుచున్నది. ఆ భక్తికి చిహ్నము భగవద్గానము, దానికి సాధనం సంగీతము. అందుకనే నారదబ్రహ్మ మొదలు త్యాగబ్రహ్మవరకు అందరూ సంగీతము ద్వారా తరించిరి.

పండితుని మొదలు పామరుని వరకు బాలురు మొదలు వృద్ధులు వరకు ఆబాలగోపాలం (పశుపక్ష్యాదులు కూడా) తరించడానికి హేతువు సంగీతము. సంగీతము క్షుద్రమైన ఉద్రేకాలను గమింపజేసి మహోన్నతమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని కలుగజేస్తుంది. కావున ప్రస్తుత ప్రపంచానికి సంగీత మార్గము అత్యావశ్యకము, అత్యంత అనుసరణీయమున్నూ.

**దృశ్యకళలు – ప్రయోజనం :** కళ్ళతో చూచి ఆనందించే నాటకం వంటి దృశ్యకళలను చాక్షుష క్రతువులు అన్నారు. అనగా కళాకారుడు తాను అభినయించగా తన నేత్రాలతో ప్రేక్షకుడు చూచి ఆనందించే యజ్ఞం వంటిదన్నమాట. ఇక్కడ కళాకారుడే యజ్ఞకర్త అయిన యజమాని. రంగస్థలం యజ్ఞవేదిక, యజ్ఞఫలం ఆనందం. ఇది కళాకారుడు తను ఒక యజ్ఞం చేస్తున్నట్లు రంగస్థల వేదికే యజ్ఞ వేదిక అయినట్లు భావించి తన ఆత్మను పరమాత్మలో అనగా ప్రతిపాద్య విషయంలో లీనం చేసినపుడు మాత్రమే 'రసోవైసః' అనే ఉపనిషత్సూక్తి సారం సిద్ధిస్తుంది.

లోకంలో అందరూ యజ్ఞం చేయరు. చేయలేరు. చేయకూడదు. సాధ్యంకాదు కూడాను. అయితే "అన్నాద్భవంతి భూతాని యజ్ఞం కర్మ సముద్భవః" అని శ్రీ మద్భగవద్గీతలో చెప్పినట్లు సర్వకర్మ సాధనమైన ఈ యజ్ఞస్వరూప చక్రంలో ప్రవేశిస్తే చాలు. మనం అందరం కృతార్థులం కావచ్చు. అయితే పండితులైన వారికి ఇట్టి ప్రవేశం సుసాధ్యం. బ్రహ్మానంద స్వరూపం ఇలా ఉంటుంది అని తెల్సుకోలేని సామాన్య జనులు సైతం గుర్తించి అనుభవించడానికి సాధనాలే ఈ కళా స్వరూపాలన్నీ కాబట్టి కళలన్నీ సామాన్య ప్రజల కొరకే. (కళ కళకోసమే కాదు) మరియు ప్రజలచే అనుభవింపబడి ఆదరింపబడినపుడు మాత్రమే వీనికి సార్ధకత మరియు ప్రయోజనం చేకూరుతుంది.. అంతేకాదు కళల ద్వారా సామాన్య ప్రజలను సన్మార్గంలోనికి మళ్ళించి మాన్యులను చేయడం సాధ్యమౌతుంది. నేడు సినిమాలు, వీడియోల ద్వారా తప్పుదోవ పడుతున్న సామాన్య ప్రజానీకానికి సద్బోధ చేయడం సంగీతాది కళల ప్రయోజనం. అందుకే నాట్యవేదులు అయిన ఋషులు నాట్యాన్ని క్రతువు' అన్నారు.

**కళలు హరికథ :** ఆంధ్రదేశంలో ప్రసిద్ధమైన హరికథ అనేది ఒక సంగీతం, సాహిత్యం, నృత్యం అభినయం, గాత్రం మొదలు అన్నీ కలబోసి రూపొందిన కళాఖండం హరికథ. 'హరికధ' అన్న మాటలోనే ఉన్నది ఈ కళారూపం భక్తి రస ప్రధానమైనది అని. ఈ హరికథా గాన కళాకారులు బహుపాత్రధారులు కావాలి. ఇది అత్యంత క్లిష్టమైన కళారూపం, ఎక్కడ ఎంత చిన్న పొరపాటు జరిగినా రసభంగమే అవుతుంది. హరికధల గురించి తెలుగు వారికి కొత్తగా చెప్పవల్సిన పనిలేదు. హరికథా గానంలో అత్యంత ప్రసిద్ధులు శ్రీ మదాదిభట్ల నారాయణ దాసుగారు, వారు హరికధ చెపుతూంటే ఆ రోజుల్లో మైకులు లేకపోయినా సుమారు 10కి.మీ దూరం వినిపించేదట. ఈ హరికథా సంప్రదాయానికి ఆద్యులు పరమ భాగవతులైన ప్రహ్లాద నారదపరాశర వుండరీకాదులు అని చెప్పవచ్చును. **ధన్యాపుణ్యానిమాన్ పరమ భాగవతాన్ స్మరామి.**

**సంగీతము వాయిద్యములు :** కర్ణాటక, హిందూస్థానీ గాత్రం సామవేద గానం మొదలైనవి. వీనికి అంగములు, సహకారములు అగు వాయిద్యములు, ముఖ్యంగా వేద ప్రతిపాద్యములగు వీణాది వాయిద్యములు గొప్పదైన రసానందాన్ని' చక్కగా అభివ్యక్తీకరిస్తాయి. యజ్ఞంలో ఋత్విక్కులగు బ్రాహ్మణులు, యజమానియగు మహారాజు అశ్వమేధ, రాజసూయాది యజ్ఞములలో ఆయా సందర్భములలో వీణ మీటుతూ తాము చేసిన ఉత్తమ కార్యములను గూర్చి గానం చేయాలని వేదంలో చెప్పబడినది. తంత్రీ, సుషిర, ఆతోద్యఘన

# భద్రాచల రామదాసు కీర్తనలు

ఇటువంటి ఈ గ్రంథములను ముద్రించే అవకాశము మాకు, మా పిల్లలకు కలగటము మా పూర్వజన్మ సుకృతము. సంగీతకళాకారులు, విద్వాంసులు, రామభక్తులందఱు ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకొని భద్రాచల సీతారామస్వామి వారి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని మనసారా ఆశిస్తున్నాను. ఈ పుస్తక ప్రచురణకు సహాకరించిన వారందఱికీ మా మనః పూర్వక కృతజ్ఞతలు. - శ్రీరామసేవలో **నేండ్రగంటి కృష్ణమోహన్.**

(గతసంచికలో 88వ కీర్తన అచ్చులో పొరపాటుకు చింతిస్తున్నాం. ఆకీర్తన తిరిగిప్రచురిస్తున్నాం ॥సం॥)

## 100. రావయ్య భద్రాచల రామ

**పల్లవి :**

రావయ్య భద్రాచల రామా రమణీయ జగదభి రామ లలామ ॥

**అనుపల్లవి :**

కేవల భక్తి విలసిల్లగ భావము దెలిసిన దేవుడవైతే ।

**చరణములు :**

1. ప్రొద్దున నిన్ను పొగడుచు నెపుడు
పద్దు మీరగాను భజన చేసెదను
గద్దరి తనమున ప్రొద్దులు పుచ్చుచు ముద్దులు
గులుకుచు మునుపటి వలెనిటు ॥ రావయ్య ॥

2. నన్ను గన్న తండ్రి నామదిలోన నీ కన్న
నితరుల గొలిచెద నా
శ్రీకర దివ్య ప్రభాకర కుల ర-
త్నాకర పూర్ణసుధాకర తేజా ॥ రావయ్య ॥

3. అంజలి సేయ నీ వరమరలేని
యడియేని నీవు కటాక్షము బూని
ముజ్జగములకును ముదమిడు పదముల
గజ్జెలు కదలగ ఘల్లుఘల్లు మన ॥ రావయ్య ॥

4. దోషము లెంచని దొరవని నీకు
దోసిలి యొగ్గితి దొలుత పరాకు
దాసుని తప్పులు దండముతో తీరు
మీసము గలిగిన దాస పోషకుడై ॥ రావయ్య ॥

## 100. ఆనందభైరవి రాగం - ఆది తాళం

22వ మేళకర్త ఖరహరప్రియ జన్యం - సగరిగమపదపస - సనిదపమగరిస

అంతరగాంధారం అన్యస్వరము - గ

**పల్లవి :**

ప ద ప మ ప మ గ రి సా రి ప మ గ రీ। సా ; సా స గ । రి గా రి సా రి స ॥
రా . . వ . . య్యభ ద్రా . . . చ ల। రా . మ శ్రీ . । రా . . . మ . ॥

నీ- స సా గా రీ ; గ మా ప ద ప । మా ప రి స నిద పా । ప మ గ రి ని స గ మ ॥
.- ర మ ణీయ . జ గ ద భి . । . రా . . మ . ల । లా . . . మ . . . ॥

॥ రావయ్య ॥

**అనుపల్లవి :**

; , పా ప మా ; పా సారిస నీ । ; స స మ గా రి । స ని నీ సా సా ॥
.. కే వ ల . భ క్తి . . . । . వి ల . సి . । . . . ల్ల గ ॥

; పా , రి సా స ని రి సా ని ద పా। ; , మ గ మ పద ప । ప మ గ రి ని స గ మ ॥
..భా . వము తె . లి . సి . న । . . దే . వు డ . . । వై . . . తే . . . ॥ రావయ్య॥

**చరణములు :**

1. ; , పా ప ప మ గ రీ సా , సారిస । నీ స సా గ రీ । ప మ గ రి సా సా ॥
.. ప్రొ ద్దుప్రొ . ద్దు న ని . న్ను . . । . పొ గ డుచు । నె . . . ప్పు డు ॥

# 101. రావోయి రామన్న

పల్లవి:

రావోయి రామన్న రావోయి రామన్న
ఈవోయి సాయుజ్య మింపొందగాను
ఓ దయాపర నీదు సేవకై నే
నాసించియున్నాడ ఆర్తరక్ష వేగమే ॥రావోయి॥

చరణములు:

1. మదనాంధకారము మది తెలియనీయదు
వలదు సంసారవాంఛ ఏమిసేతు
మదిలోన యముడంటే మరి బెదురుచున్నది
అదె వెరవకుమని అభయమిమ్ము రామ ॥రావోయి॥

2. పున్నమచంద్రుని బోలు నీ నగుమోము
కన్నులజూపరా కరుణాసముద్ర
ఎన్నాళ్ళు దుర్బుద్ధులేమందురా నన్ను
గన్నతండ్రి వేగ మన్నించరా రామ ॥రావోయి॥

3. నీవు భద్రాచల నిలయుండవైయుండి
కావవయ్యా రామదాస విలాసా ॥రావోయి॥

## 101. బిలహరి రాగం - ఆది తాళం (తిస్రగతి)

29వ మేళకర్త ధీరశంకరాభరణం జన్యం - సరిగపదస - సనిదపమగరిస

పల్లవి :

దరిసనిద పదప మగరీ। గా పద పమగ। రిగ సా సా ॥
రా. వో. యి . రా. మ . న్న। రా వో . . యి . । రా . మ న్న ॥

సరిగా రీ గా పా పా। దా స నిదప। మగరిగపద ॥
ఈ . వో యి సా యు జ్య। మిం పొం . ద . । గా . ను . . . ॥

దప మగరీ గ పా పపా । గా ప దా స । స నినిదదా ॥
ఓ . . . . ద యా ప ర । నీ దు సే వ । కై . . . నే ॥

;, సా మ మా ; మా మా మ మ । గరి గ మా ప ని ప । ప మ గ రి గ మ పా ॥
. . ప ద్దు మీ . ర గ ను . । . . భ జ న చే . । . . సె . ద . ను ॥

;, ప ని ని ప మ పా సా సా సారిస । నీ , స మ గ రీ । స ద నీ సా సా ॥
. . గ . ద్ద రి . త న ము న . . । . . ప్రా . ద్దు లు । పు . . చ్చు చు ॥

;, పా రి సా స ని రి సా నిద పా । ; గ మా నిప ప మ । గ రి స రి ధి స గ మ ॥
. . ముద్దు లు గు . లు . కు . చు । . ముసు ప . టి . । వ . లె . ని . టు . ॥ రావయ్య ॥

2. ప ద ప మ ప మ గ రి సా , సా , ధీ । ; స సా గా రి । ప మ గ లిమ గా రి స ॥
న న్ను . గ . . న్న . తం . డ్రి . నా । . మది లో న । నీ . . . . . . . . ॥

; ధి సా మా మ మా మా మపమమ గా , , రి గ మా ప మా । మప మ గ రి గ మ పా ॥
. . క . న్న ని త రు ల . . . . । . . గొ లి చె ద । నా . . . . . . . ॥

;, ప ని ని ప మ పా సా సా నీ । సా స మ గ రి సా । స ని ద నీ , సా ॥
. . శ్రీ . క ర . బి . వ్య ప్ర । భా . . క . ర । కు . ల . . ర ॥

; పా గా , రి సా స ని ని రి స నిద పా । మ గ మా ని ప ప మ । గ రి స రి ధి స గ మ ॥
. . త్రా . . క ర పూ . . . . ర్ణ . సు । ధా . . క . ర . । తే . . . జ . . . ॥
॥ రావయ్య ॥

3. ; ప ప మ గ రీ సా ; సా రి స । ధీ ధి సా గ రీ । ప మ గ రి రి గా రి ॥
. . దో . . ష ము లెం . చ ని . । . దొ ర వ ని । నీ . . . కు . . ॥

సా- ధి సా మ మా ; మా మా మ మ । గా రి గ మా ప మ । ప మ గ రి గ మ పా ॥
. - దో . సి లొ . గ్గి తి ని . । . . తొ లు త ప । రా . . . కు . . ॥

; పా , ని ప మ పా ; సా సరి స । నీ , స మ గ రీ । సని నీ సా , సా ॥
. దా . సు ని . త . ప్పు లు . . । . . దం . డ ము । తో . . బీ . రు ॥

;, పా రి సా స ని ని రి స నిద పా । ; , మ గ మ పదపా । మప మ గ రి ధి స గ మ ॥
. . మీ స ము గ . లి . . గి . న । . . దా . స పో . । ష . . కు . డై . . . ॥
॥ రావయ్య ॥

(మిగిలిన చరణములు పైదానివలె పాడుకోదగును)

i. దా రి సరీ ద రిస నిదప ।దస నిదపా , ప ।దప మగ పద ॥
నా సిం . చి యు . న్నా . డ . ।ఆ . ర్త ర . . క్ష ।వే . . గమే . ॥

ii. దా గరి గప మ మ గ గ రి సా ।గరి సని దప దని ।దప మగ పదా ॥
ఆ సించి . . యు . న్నా . డ ।ఆ . ర్త . ర . క్ష . ।వే . . . గమే ॥ రావోయి ...

చరణములు :

1. ద నిద ద పమగగరిగపా , ।రిగప దప మ గ ।రిమగ సా , ॥
మ ద . నాం . . ధ కా . ర ము . ।మది తె లి . య . ।నీ . య దు . ॥
స ని ధ సా రి గ రి గ పా ప ।గా ప ద సా ।స నినిదదా ॥
వ ల దు సం . సా . ర వాంఛ ।ఏ మి సే . ।తు . . . . ॥
స ని ద ప మగ ప ద సా సా ।ద గ స రి గ పమ ।మగరి స సా ॥
మది లో . . న యు ముడం టే ।మరి బె దు రు . . ।చు . . న్న ది ॥
దరీ గరిస దరి సని దప దా ।ద స ని ద ప ప ।మ గ రి గ పద ॥
అదె వెఅవ కు . . . మ . ని ।అ భ య మి . మ్ము ।రా . మ . . . ॥ రావోయి ...

2. దని ద ప దప మ గ రి గ పా పా ।రి గ ప దప మ గ ।రిగా సా , ॥
పు . . న్న మ . చం . ద్రు ని బో లు ।నీ . న గు . మో . ।. . ము . ॥
గద ప మ గ సా రి గ పాపా ।గ ప దా , స ।స నినిదదా ॥
క . . న్ను ల జూ . ప రా . ।క రు ణా . స ।ము . . . ద్ర ॥
సని ద ప మ గ ప ద సా సా ।ద గ గ రి గ పమ ।మగరి సా స ॥
ఎ . న్నా . ళ్ళు . దు . ర్బుద్ధు ।లే . మం . దు . . ।రా . . న న్ను ॥
దా ద రీ రి గరి సని దప ।ద రి స ని ద ప ।మగ రి గ ప ద ॥
గ న్న తండ్రి వే . . . గ . ।మ . న్నిం . చ . ।రా . రా . మ . ॥ రావోయి ...

3. సని ద ప మగ గ రి గ పా , ।గ ప దా సా ।స ని ద ప దా ॥
నీ . వు . భ . ద్రా . చ ల . ।ని ల యుండ ।పై . యుం . డి ॥
దా ద గరీ గ ప మగ సా స ॥ గ రి సనిదప ।మగ రిగపద ॥
కా వ వ . య్యా . . . రా మ ॥ దా . స . . వి ।లా . సా . . . ॥ రావోయి ...

## 102. వందనమో రఘునాయకా

పల్లవి:

వందనమో రఘునాయకా
ఆనందము శ్రీరఘునాయకా ॥వందనమో॥

అనుపల్లవి:

పొందుగ పాదారవిందము కను-
గొందునా రఘునాయకా ॥వందనమో॥

చరణములు:

1. ఎవరేమన్నారు రఘునాయకా నే
వెరవజాల రఘునాయకా
నవనీతచోర నీ నామమెగతియని
నమ్మితి రఘునాయకా ॥వందనమో॥

2. మన్ననతో రఘునాయకా నా
మనవి వినుము రఘునాయకా
సన్నుతింపజాల తండ్రీ
సరసిజదళనేత్ర రఘునాయకా ॥వందనమో॥

3. చపలచిత్తుడ రఘునాయకా నన్ను
చేపట్టుమీ రఘునాయకా
విపరీతగుణముల నిడుమల బడితిని
ఉపాయ మెరుగను రఘునాయకా ॥వందనమో॥

4. దాసపోషక రఘునాయక నీవు
దాతవు రఘునాయకా
వాసిగ భద్రాచల రామదాసుని
ఆసదీర్పుము రఘునాయకా ॥వందనమో॥

# 102. ఖమాస్ రాగం - ఆది తాళం

28వ మేళకర్త హరికాంభోజి జన్యం - సమగమపదనిస - సనిదపమగరిస

పల్లవి :

i. మ గమ ప పా గ మ పా , ని దా దని । ప ద ని సా , సా । ని రిస ని ద ప పదప ॥
పం . ద న మో రఘు నా . యకా ఆ . । నం . ద ము . శ్రీ । ర ఘు . నా . య కా . . ॥

ii. మ గమ ప పా గ మ పాస ని దా దని। సా గరి సా , సా। ని రిస ని ద ప పదప ॥
పం . ద న మో రఘు నా . య కా ఆ . । నంద . ము . శ్రీ । ర ఘు . నా . య కా . . ॥

iii. మ గ మ ప పా గ మ పస నిరిసా ని దా దని । స మ గ సా , సా ।
పం . ద న మో ర ఘు నా . . . . య కా ఆ . । నం . ద ము . శ్రీ ।

ని రిస ని ద ప ప దప ॥
ర ఘు . నా . య కా . . ॥ వందనమో . . .

అనుపల్లవి :

i. మ స ని దనిప దాని స ని రి సా స గరి। రి మ గ సా , ద ని । సా రి నిరి సనిదప ॥
పొం . దు గపా . దార విం . దము క ను.। గొం . దు నా . ర ఘు । నా య కా . . . . . ॥

ii. మ స ని దనిప దాని స ని రి సా స గరి । రి మ గ రిససా , ద ద ని ।
పొం . దుగపా . దారవిం . దము క ను . । గొం . దు నా . . . . ర ఘు ।

సా రి నిరి సనిదప ॥
నాయ కా . . . . . ॥

iii. మ స ని దనిప దాని స ని రి సా స గరి। రి మ గ రిససా , ప ప ప ।
పొం . దు గపా . దార విం . ద ము క ను.। గొం . దు నా . . . . ర ఘు।

చరణములు :

1. ద నిద దప మగాస సమ గా మ పాపా । పమనిదా నిప ద ని । నీరిససా ని దమపా ॥
ఎ వ . రే . మన్నారు రఘు నా య కానే । వెఱవ జా ల . ర ఘు । నా . . . య కా . . ॥

i. మని దా నిప ద నిసా స గరి మ గ రి స స స । నిరి స ని దా , గమ । ప సా ని దా ;॥
నవ నీ త . చోరనీ నా . . మ మె గ తి య ని । న . . మ్మితి . ర ఘు । నా . య కా . ॥

ii. మని దా నిప ద నిసా స గరి మ గ రి స స స । ద ని స రిప ప ప ।
నవ నీ త . చోరనీ నా . . మ మె గ తి య ని । న . మ్మితి . ర ఘు ।

దా , ని రి స నిదప ॥
నా . . . య కా . . . ॥ వందనమో . . .

2. ద నిద ప దప పమగస సమ గా మ పా పా। మనిద ద ద నిప ద ని ।
మ . . న్నన . తో . . . రఘు నా య కా నా । మనవి విను ము . ర ఘు ।

నీరిససా ని దమపా ॥
నా . . . య కా . . ॥

గమ ని దా నిప దా ని స ని రి సా ;। దనిసరి నిసనీ ।
స . న్నుతిం ప . జా ల తం . . శ్రీ . । సరసిజ దళనే ।

ద రి స ని ద ప పానిద ॥ పమగా మ ప పా
త్ర రఘు నా . య కా . . ॥ వం . . ద న మో . . . .

3. ద ని ద దప మ గ స సమ గా మ పా ప ప । పమ నీ ద ని పద ।
చ ప ల చి . త్తు డ . ర ఘు నా య కా న న్ను । చే . ప ట్టుమీరఘు ।

ని రి స ని దమపా ॥
నా . . య కా . . ॥

మని దా నిప ద ని స స స గరి మగ రిససస । దని సా రి ని స ని ద ।
వి ప రీ త . గు ణము ల ని డు . మల బడితిని । ఉ . పాయ మె రుగ ను ।

ద ని రి స ని ద ప నిద ॥ పమగా మ ప పా
ర ఘు నా . య కా . . . ॥ వం . ద న మో . . . .

4. ప స ని ద ప మ గస సమ గా మ ప పా ప । పమ ని ద ని ప ద ని ।
దా . స పో . ష క . ర ఘు నాయక నీ వు । దా . త వు . . ర ఘు ।

నీరిససా ని దమపా ॥
నా . . . య కా . . ॥

మనిదని స సా స గరి రి మ గ సా స స । ని స రి నిస ని దా ।
వా . సిగ భ ద్రా చ ల . రా . మ దా సుని । ఆ . స దీ . ర్పు ము ।

ని రి స నిదపా ప నిదప ॥
ర ఘు . నా . . య కా . . ॥ వందనమో . . .

వాయిద్యములు సంగీతమునకు ఆనుషంగికములు. రమ్యములైన దృశ్యములను చూచినపుడు, మధురమైన ధ్వనులను విన్నపుడు సుఖంగా జీవించే వారికి కూడా ఒక్కొక్కసారి మనసులో ఒకరకమైన ఆవేదన కలుగుతుంది. అట్టి స్థితిలో తనకు తెలియని అనిర్వచనీయ మైన ఒకానొక అనుభూతిని జీవి పొందుతాడు. అది అనుభవమని గాని, స్మృతి అనిగాని చెప్పలేము. జన్మాంతరములకు సంబంధించిన సుఖదుఃఖాది సంస్కారముల పరిణామమే ఈ ఆవేదన. ఈ ఆవేదన మనుష్య జంతుసాధారణము. బహుశా ఇది జీవాత్మ పరమాత్మల యొక్క అభేదానందానుభూతి కావచ్చు. ఈ జ్ఞానము మనుష్యుని బుద్ధికి, వాక్కుకి అందనిది. ఈ విధముగా సంగీతము మనకు తెలియని కోణములలో కూడా నిద్రాణ స్థితిలో ఉన్న ఉత్తమ సంస్కారములను జాగృతం చేస్తుంది. ఈ సంగీత మాధుర్య రసాస్వాదనశక్తి జంతుజాలములో కూడా యున్నది. అందుకే 'శిశు ర్వేత్తి – పశుర్వేత్తి, వేత్తి గానరసం ఫణిః" అని అన్నారు.

**సంగీతము లలితకళలు :** లలిత కళలను 'లలితం విజ్ఞానం' అని కాళిదాసు వర్ణించాడు. సంగీతము, నాట్యము, చిత్రలేఖనము, శిల్పం వీనికి ఆనుషంగికము లైనవి. ఇవన్నీ లలిత కళలని చెప్పవచ్చును. ముత్యాలముగ్గులు, రత్నాల రంగవల్లులు, విచిత్ర తిలక రచనలు, పాదాల మీద, చేతులమీద, గోడల మీద దిద్దే రంగులు, భక్తి చిత్రములు, ఏనుగులు మొదలు వాని శరీరములమీద తీర్చిదిద్దే వర్ణములు ఇవన్నీ చిత్రకళలోని భాగములే. ఆభరణములు తయారుచేసే కంసాలివారు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగులు మొదలగువారు అందరూ శిల్పులే. అమరశిల్పి జక్కన, అక్షరశిల్పి తిక్కన మొదలగువారు రచించిన అనంతమైన శిల్ప సంపద అందరికీ సుపరిచితమే కదా!

**సంగీతము ప్రకృతి :** చెట్ల ఆకుల రాపిడిలో జనించే మర్మర ధ్వని, కోకిల కూజిత' ధ్వని, సెలయేళ్ళ "గలగల" ధ్వని మొదలైన దంతా మధురమైన సంగీతమే. అసలు సప్తస్వరాలు, సప్త 7 తిర్యగ్ జంతుజాలము యొక్క నాదాలను ఒరవడిగా పెట్టుకొని ఏర్పడినవేనని అమరకోశ కారుడు చెప్పాడు.

**శ్లో॥ "షడ్జం మయూరోవదతి, గావస్తు ఋషభభాషిణః**
**అజావికంతు గాంధారం క్రౌంచఃకృతి మధ్యమమ్**
**పుష్పసాధరణే పికః కూజతి పంచమమ్**
**దైవతం హేషతే వాజీ, విషాదం బృంహతే గజః॥**

అనగా నెమలి కూత 'షడ్జ' స్వరములో యుంటుంది. ఎద్దు వేసే అంకె "ఋషభ" స్వరంలో ఉంటుంది. మేక పొట్టేళ్ళు చేసే ధ్వని 'గాంధారము'లో ఉంటుంది. క్రౌంచపక్షి 'మధ్యమ' స్వరములో అరుస్తుంది. వసంత ఋతువులో కోకిలలు "పంచమ" స్వరంలో గానం చేసి శ్రోతల నలరిస్తాయి. గుర్రము సకిలిస్తే "ధైవత" స్వరములో పలుకుతుంది. ఏనుగుల యొక్క ఘీంకారములో "నిషాదం" స్వరం వినిపిస్తుంది. ఈ విధముగా ప్రకృతిలో లయవిన్యాసము జీవ చైతన్యము, నాదమాధురిని సంగీత శాస్త్రము స్వాయత్తపరుచు కున్నది. ఈ విధంగా సూక్ష్మదృష్టితో పరిశీలిస్తే ప్రకృతిలో ఒంపుసొంపులు, రంగు, రుచి, వాసనల మేలు కలయికలు మనకు సంగీతములోని లలిత పదములలో కన్పిస్తాయి. అయితే ఈలలిత కళలన్నీ ప్రయోగ శరణ్యములే. శాస్త్ర చర్చ, విచారము ఎన్నిచేసినా ప్రయోగము ద్వారానే కళలయొక్క స్వారస్యమును సహృదయులు పూర్తిగా ఆస్వాదించగల్గుతారు. అందుకే తంత్రీలయ సమన్వితము, మధురము మధురాక్షరము, సహృదయ హృదయంగమము అయినది ఈ సంగీతము. అందుచేతనే రామాయణాన్ని వ్రాసిన వాల్మీకి మహాకవి దానిని తాళ వాద్య సమన్వితంగా లవకుశులచేత రామరాజాస్థానంలో గానం చేయించినాడు. ఈ విధంగా గానం ద్వారా భక్తి ప్రచారం అనేది కాలక్రమేణ ప్రజానీకంలో బుర్రకథ, యక్షగానం, ఒగ్గుకథ, చిందులు మొదలగువానిగా రూపాంతరం చెంది ప్రచారంలో ఉన్నది. ఇతర రాష్ట్రాలలో అనేక ఇతర రూపాలలో ప్రచారం పొందింది.

**సంగీతము చతుష్షష్టి (64) కళలు :** వాత్స్యాయనాది మహర్షుల చేత కొన్ని ప్రత్యేక సందర్భములలో కొన్ని లౌకిక ప్రయోజనములు కొరకు ఈ అరువది నాలుగు కళలు వివరింపబడియున్నవి. సంస్కృతంలోని పంచ కావ్యములకు వ్యాఖ్యానం వ్రాసిన మహా పండితుడు మల్లినాధసూరి తన 'సంజీవని' వ్యాఖ్యలో కూడా ఈ కళలను గూర్చి ప్రస్తావించినాడు. మానవుడు తన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని, లౌకిక ప్రయోజనములు ఆశించి ప్రయోగించినచో తాత్కాలిక సుఖము, భగవంతునికి నిష్కామముగా సమర్పించి సేవించినచో అనంతమైన నిత్యసుఖం ఆనందానుభూతి కల్గుతాయనటంలో సందేహంలేదు. ఇందుకు మన పూర్వీకులే దృష్టాన్తము. ఇక ఈ ఆరువది నాలుగు కళల పేర్లు.

గీతం, నృత్యం, వాద్యం, కౌశల విజ్ఞానం, వచనంచోదారం, చిత్రవిధిః, పుస్తకకర్మ, పత్రచ్ఛేద్యం, మాల్యవిధిః, గంధయుక్త అస్వాద్య విధానం, రత్నపరీక్షా, సేవనం, రంగపరిజ్ఞానం, ఉపకరణక్రియా, మానవిధిః, ఆజీవజ్ఞానము, తిర్యగ్యోనిచికిత్స, మాయాకృత పాషండ సమయజ్ఞానం, క్రీడాకౌశలం, లోకజ్ఞానం, వైచక్ష్యణ్యం, సంవాహనం, శరీర సంస్కారః, విశేషకౌశలం. ఈ 24 కళలు కర్మాశ్రయములు అని చెప్పబడినవి. తరువాత వానిలో 'ద్యూత'మును సంబంధించినవి ఇరువది. వానిలో మొదటివి పదునైదు 'నిర్జీవ' సంబంధమైన కళలు అవి ఏవనగా 25 ఆయుప్రాప్తి, అక్షవిధానము, రూపసంఖ్యా, క్రియా మార్గణం, బీజగ్రహణం, నయజ్ఞానం, కరణదానం, చిత్రీచిత్ర విధి, గూఢరాశి, తుల్యాభిహారము, క్షిప్రగ్రహణము, అనుప్రాప్తిలేఖ స్మృతిః, అగ్నిక్రమః, ఛలవ్యామోహనం, 39.గ్రహదానం.

**ఇక సజీవములైదు :** 40.ఉపస్థానవిధి, 41.యుద్ధం, 42.రుతుం, 43.గతం, 44.నృత్తం.

# అభ్యుదయ ఫౌండేషన్, కాకినాడ

## సంగీత పోటీలు - 2019

సూర్య కళామందిరం, కాకినాడలో డిసెంబర్ 12,13,14,15 తేదీలలో గాత్ర వాద్య సంగీత పోటీలు ఉదయం 8 గం॥ల నుండి జరుపబడును. ఉభయ తెలుగు రాష్ట్రాల విద్యార్థినీ విద్యార్థులకు సువర్ణ అవకాశం.

### నిబంధనలు

1) జూనియర్స్ : 15 సంవత్సరములలోపు బాల బాలికలు ఒక ఆదితాళ వర్ణము, పూర్వాంగము, ఉత్తరాంగము రెండు కాలములు పాడవలెను. ముగ్గురు వాగ్గేయకారుల కృతులు పేర్లు దరఖాస్తులో వ్రాసి పంపించవలెను. ఆ మూడు కృతులలో జడ్జీలు నిర్ణయించిన కృతి పాడవలెను లేక వాయించవలెను. పోటీ సమయము 15 ని॥లు.

2) సీనియర్స్ : 16 నుంచి 25 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఏదైనా ఒక కృతి రాగము, నెరవలు, స్వరకల్పనతో పాడవలెను. సమయం 15 ని॥లు. జయదేవ, నారాయణ తీర్థ, పురందరదాసు రచనలు ముగ్గురివి పంపవలెను. అందులో న్యాయ నిర్ణేతలు నిర్ణయించిన కీర్తన పాడవలెను. సమయము 5 ని॥లు.

3) మృదంగం జూనియర్స్ : 15 సం॥రాల లోపు బాలబాలికలు ఆది, రూపక, మిశ్రచాపు, ఖండచాపు తాళములో ఒకటి పోటీదారుని ఎంపికను బట్టి ఏదో ఒకటివాయించవలెను.రెండవది జడ్జీల నిర్ణయం ప్రకారం వాయించవలెను. పోటీ సమయము 10 ని॥లు.

4) మృదంగం సీనియర్స్ : 16 సం॥రాల నుంచి 25సం॥రాల లోపు విద్యార్థినీ విద్యార్థులకు ఆది, రూపక, మిశ్రచాపు, ఖండచాపు, తాళములు జాగాతో వాయించవలెను. ఒకటి పోటీదారుని నిర్ణయం రెండవది జడ్జీ నిర్ణయం. పోటీ సమయం 15 ని॥లు.

**పోటీలలో ప్రథమ బహుమతి పొందిన విజేతలు 15వ తేది కచేరీలు చేయవలెను.**

**పోటీల వివరములు :**

| | |
|---|---|
| డిసెంబర్ 12వ తేదీ వీణా, మృదంగం | డిసెంబర్ 14వ తేదీ గాత్రం |
| డిసెంబర్ 13వ తేదీ వయోలిన్, ఫ్లూటు | డిసెంబర్ 15వ తేదీ సంగీత కచేరీ |

-దరఖాస్తుతో పాటు వయసు ధృవీకరణ పత్రం జతపరచవలెను.
-ముగ్గురు వాగ్గేయ కారుల కృతుల లిస్టు రాగం, తాళం, వాగ్గేయకారుని పేరుతో వ్రాసి పంపవలెను.

| జూనియర్స్ | సీనియర్స్ |
|---|---|
| ప్రథమ బహుమతి : 3,000/- రూ॥లు | ప్రథమ బహుమతి : 4,000/- రూ॥లు |
| ద్వితీయ బహుమతి : 2,000/-రూ॥లు | ద్వితీయ బహుమతి : 3,000/- రూ॥లు |
| తృతీయ బహుమతి : 1,500/- రూ॥లు | తృతీయ బహుమతి : 2,000/- రూ॥లు |

**పూర్తి చేసిన దరఖాస్తులు డిసెంబర్ 8వ తేదీలోపుగా పంపవలెను.**

పంపించవలసిన చిరునామా

**శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి**

అభ్యుదయ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్, 8-11-17/2, నండూరి వారి వీధి, గాంధీనగర్,
కాకినాడ - 533 004 . సెల్ : 9963110942. Email : peddadasuryakumari2@gmail.com

బాదం మాధవరావు, ఛైర్మన్
అభ్యుదయ ఫౌండేషన్, కాకినాడ

---

ఇక "శయనోపచార" సంబంధములు పదునారు : పురుషస్వభావ గ్రహణము, స్వరాగ ప్రకాశనము, ప్రత్యంగదానము, నఖదంతముల విచారము, నీవీస్రంసనము, గుహ్యాన్య సంస్పర్శనానులోమ్యం, పరమార్థకౌశలం, హర్షణ్ణ, సమానార్థతా కృతార్థతా, అనుప్రోత్సానం, మృదుక్రోధప్రవర్తనం, సమ్యక్ క్రోధ వివర్తనం, క్రుద్ధప్రసాదనం, సుప్త పరిత్యాగ, చరమస్వాప విధిః, గుహ్యా గూహనం!

ఇక నాలుగు 'ఉత్తర' కళలని చెప్పబడినవి. అవి సాశ్రుపాతం రమలియ శావదానం, స్వశపథక్రియా, ప్రస్థితానుగమనం, పునఃపునః నిరీక్షణం.

ఈ అరువది నాలుగు కళలనే భోజుడు మొదలగువారు అక్కడక్కడా కొన్ని మార్పులతో చెప్పినారు. ఎవరెన్ని చెప్పినా ఈ కళలన్నీ షోడశ కళాపరిపూర్ణుడైన ఆ పరమాత్మునివే ఆ పరమాత్మునికే సమర్పితము.

నమోస్త్వనంతాయ సహస్రమూర్తయే సహస్రపాదాక్షి శిరోరు బాహవే!
సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే సహస్ర కోటీయుగ ధారిణే నమః॥
హరిః ఓమ్ తత్సత్.

**- 'గానకళ' పూర్వసంచిక నుండి పునర్ముద్రితం**

# శ్రీ కార్తికేయ గానసభ – హైదరాబాద్ సంగీత పోటీల విజేతలు

| Sl.No. | Category | Music Type | 1st Prize | 2nd Prize | 3rd Prize | Consolation |
|---|---|---|---|---|---|---|
| 1 | Sub Juniors - Geethams, Swarpallavi/Swarajathi Competition | VOCAL | G Ram Praneel | Suniti | D V Karthika Manaswini | 1. R Sloka<br>2. S Janani Bhavishya |
| 2 | Sub Juniors - Geethams, Swarpallavi/Swarajathi Competition | VIOLIN | T Piyush Sreeniketh | N Nayana | A Gnana Sindhu | |
| 3 | Sub Juniors - Thyagaraja Krithi Competition | VOCAL | R Sloka | D V Karthika Manaswini | 1. L Mihir Sai Karthik<br>2.Pranavi Joshi | 1. R Sreeyuktha<br>2. Suniti |
| 4 | Sub Juniors - Thyagaraja Krithi Competition | VEENA | L Sai Karthik Mihir | Suniti | | |
| 5 | Sub Juniors - Bhadrachala Ramadasu Keerthana Competition | VOCAL | Suniti | D V Karthika Manaswini | R Sloka | 1. Pranavi Joshi<br>2. G Sandeep |
| 6 | Sub - Juniors - Annamacharya Keerthana Competition | VOCAL | D V Karthika Manaswini | Pranavi Joshi | R Lahari | 1. R Sreeyuktha<br>2. R Sloka<br>3. G Sankeerthana |
| 7 | Juniors - Varnams & Trinity Compositions Competition | VOCAL | K N Vaishnavi | S Pranathi | 1. G V Kowstubh Sarma 2. K Gayathry Varenya | 1. Marellapudi Sriya<br>2. CGL Sathwika<br>3. S Urjitha Patel |
| 8 | Juniors - Varnams & Trinity Compositions Competition | VIOLIN | K Gayathry Varenya | K S Padhmaavathy | T Jaya Raghuram Charan | |
| 9 | Juniors - Thyagaraja Krithi Competition | VOCAL | Marellapudi Sriya | R Veda | S Pranathi | 1. B Asritha<br>2. Sumedha Ramesh<br>3. A Srujana |
| 10 | Juniors - Thyagaraja Krithi Competition | VEENA | D Girija Sravani | Marellapudi Sriya | J Bhavana | |
| 11 | Juniors - Thyagaraja Krithi Competition | VIOLIN | T Jaya Raghuram Charan | K Gayathry Varenya | N Sumana | |
| 12 | Juniors - Bhadrachala Ramadasu Keerthana Competition | VOCAL | V Pranathi | TNS Rohit | Sumedha Ramesh | N Sumana |
| 13 | Juniors - Annamacharya Keerthana Competition | VOCAL | K N Vaishnavi | A Abhinav | 1. V Prnathi<br>2. TNS Rohit | 1. Ch Lakshana<br>2. B Asritha |
| 14 | Seniors - Ragam, Neravu & Swarakalpana Competition | VOCAL | I Vikas Maitreya | N C Sai Santoshi | | |
| 15 | Syama Sastry 'Ratna Trayam' Swarajathi Competition. | VOCAL | B Arunima | ANL Sirisha | 1. V Pranathi<br>2. J Aditya | |
| 16 | Juniors - Percussion - Mridangam Competition | Mridangam | KPS Kartikeya Adinarayana Sarma | SV Dinesh Hrushitesh | A Krishna Saathwik | |
| 17 | Seniors - Percussion - Mridangam Competition | Mridangam | K Krishna Sravan | V Lakshmi Ajay | | |
| 18 | Juniors - Elocution Competition | | V N V Abhinav Rishi | Chinta Siddharth | | |

# సంగీత సభల కార్యకలాపములు - 'విహారి'

## ఘనంగా వెంకటస్వామినాయుడు జయంతి

ప్రఖ్యాత వయోలిన్ విద్వాంసులు ద్వారం వెంకటస్వామి నాయుడు జయంతిని ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరం శంకర మఠంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖకు చెందిన కుమారి మంథా శ్రీరమ్య వయోలిన్ కచేరీకి డాక్టర్ మండపాక రవి మృదంగంపై , తెనాలికి చెందిన కె.వి.రామకృష్ణ ఘటంపై సహకరించారు. వెంకటస్వామినాయుడు చిత్రపటానికి ప్రఖ్యాత వయోలిన్ విద్వాంసులు ద్వారం దుర్గాప్రసాదరావు, పూలమాల వేసి నివాళులు అర్పించారు. విశాఖకు చెందిన ఎస్.పి.రామమూర్తి దంపతులు, చక్రధర్ కళాకారులను సత్కరించారు. అధ్యక్షులు ధవళ సర్వేశ్వరరావు, చాగంటి కొండలరావు, డాక్టర్ అయ్యగారి రాఘవరావు, మహేశ్వరరావు, వడ్లమాని శిరీష నాయుడు, కార్యవర్గ సభ్యులు, సంగీతాభిమానులు విశేషంగా పాల్గొన్నారు. శ్రీరమ్య తన కచేరీ నాటకురంజి వర్ణంతో ప్రారంభించి బేగడలో వల్లభనాయకస్య, నన్ను విడచి కదలకురా రీతిగౌళలోను, మనసా ఎటులోర్తునే, మరివేరెదిక్కెవ్వరు, శ్రీగురుగుహ, భవనుత, వినిపించి 'ఇంత సౌఖ్యమని' కాపిరాగ కృతి ప్రధాన అంశంగా వాయించారు. రాగం –తానం రాగమాలికగా బేహాగ్, బాగేశ్వరి, జైజయవన్తి – స్వరం (తగ్గింపుస్వర రాగ మాలిక – ఔడవరాగాలలో), మరాఠీ దేశభక్తి గీతంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

## విశాఖ మ్యూజిక్ & డాన్స్ అకాడమీ, కళాభారతి, విశాఖపట్నం

24.11.19న కళాభారతి ఆడిటోరియంలో కళాభారతి సంగీత పాఠశాల విద్యార్థుల సంగీత విద్యా ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఇందు సుమారు 71మంది గాత్ర సంగీతం, వైలన్, మృదంగ విద్యార్థులు పాల్గొని విభిన్న అంశాలలో ప్రదర్శన యిచ్చారు. ఈ కార్యక్రమాన్ని కార్యదర్శి జి.ఆర్.కె.రాంబాబు జ్యోతిప్రజ్వలన చేసి &ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాభారతి 28 సంవత్సరాలుగా అతి తక్కువ ఫీజులతో కేవలం మన కళలు, సంస్కృతిని తర్వాత తరానికి అందించాలనే సదుద్దేశ్యంతో కళాశాల నడుపుతున్నామని తెలిపారు. సంగీత కళాశాల గాత్ర ఉపాధ్యాయులు సి.హెచ్.ధనంజయ్‌నాయుడు, వయోలిన్ ఉపాధ్యాయులు హెచ్.రాంచరణ్, మృదంగం ఉపాధ్యాయులు జి.వెంకట్రావు తదిరులు పాల్గొన్నారు. అధ్యక్షులు సి.ఎస్.ఎన్.రాజు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసారు.

## ముగిసిన 'శ్రీ సద్గురు సన్నిధి' సంస్థ వార్షికోత్సవ వేడుకలు

రాజమహేంద్రవరం నగరంలో క్రమం తప్పకుండా ప్రతి నెలా శాస్త్రీయ సంగీత, నృత్య కార్యక్రమాలను నిర్వహిస్తూ అటు కళాకారులను ప్రోత్సహించడంతో పాటు ఇటు మరుగున పడుతున్నసంప్రదాయ సంగీత, నాట్య కళలను పునర్జీవం చేసేందుకు పాటు పడుతున్న శ్రీ సద్గురు సన్నిధి సప్తమ వార్షికోత్సవాలు, త్యాగరాజ నగర్ (టి.నగర్)లో వున్న శ్రీ రాజమహేంద్రి శాస్త్రీయ సంగీత, నృత్య కళాశాల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఇటీవల ఘనంగా జరిగాయి. త్యాగరాజ నారాయణ దాస సేవా సమితి ఆడిటోరియంలో సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి శిస్టు మధుసూచనరావు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన కార్యక్రమాలు ప్రియులను ఆకట్టుకొన్నాయి. తొలిరోజు సాయంత్రం వి.ఎల్.తులసీ విశ్వనాథ్ (రాజమహేంద్రవరం) గాత్ర కచేరీ జరిగింది. ఆ తర్వాత ప్రఖ్యాత నాట్యాచారిణి ఆర్.జీవన కిరణ్మయి శిష్య బృందం వారి కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. రెండవ సాయంత్రం పెరవలి నందకుమార్ (గుంటూరు)వయోలిన్ సోలో జరగగా శ్రీకమలాకర యోగీష్ మృదంగంపై, శ్రీ సరస్వతుల హనుమంతరావు ఘటంపై సహకరించి శ్రోతలను తన్మయులను చేశారు. ఆ తర్వాత ప్రఖ్యాత వాట్యాచారిణి పంపన భాస్కరకుమారి శిష్య బృందం వారి నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకొంది.

మూడవ రోజున శ్రీ రాజమహేంద్రి శాస్త్రీయ సంగీత, నృత్య కళాశాల ద్వితీయ వార్షికోత్సవాన్ని విద్యార్థినీ, విద్యార్థుల నిర్వహణలో ఆత్మీయపూరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పదాన్యులు వాడ్రేపు రమణారావు, ముత్తంగి బుచ్చిరామయ్య, కందుల వెంకటచలపతిరావు, నర్గ మురళీకృష్ణ, దేవరపల్లి గోపి కిషోర్ తదితరులు అతిథులుగా పాల్గొన్నాను. శిష్టు మధుసూదనరావు చేస్తున్న కృషిని, కొనియాడారు. మధుసూదనరావు మాట్లాడుతూ సంగీత, నృత్య, వాయిద్య కళలను అభ్యసించే విద్యార్థినీ విద్యార్థులు ఎంతో కాలం నిబద్ధత , క్రమశిక్షణతో పాటు సాధనతోనే రాణించగలరని అన్నారు. అయితే కొంతమంది తల్లితండ్రులు ఇదేమీ పట్టించుకోకుండా తమ పిల్లలుఆభ్యాసన ఆరంభించిన తొలివాళ్లలోనే వేదికలపై ప్రదర్శనలు ఇవ్వాలని ఉవ్విళ్ళూరు తూంటారని, ఆధోరణి ఆభిలషణీయమైనది కాదని వారన్నారు. గురువుల తారసపడితే నమస్కరించాలన్న సంస్కారం కూడా నేటి విద్యార్థుల్లో కొరవడుతోందని, వారికి ఆ సంస్కారాన్ని అలవర్చాలన్న భావన కూడా కొందరి తల్లిదండ్రుల్లో ఉండటం లేదని, పైపెచ్చు విద్యార్థులను మందలిస్తే మాత్రం గురువులను నిలదీస్తూ తమ

బిడ్డల భవిష్యత్తు వారే చేతులారా నాశనం చేస్తున్నారని, ఈ ధోరణి మారితేనె విద్యా రంగంలో ఆశించిన ఫలితాలు రావడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తు కూడా ఉజ్వలంగా ఉంటుందన్నారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థుల గాత్ర కచేరీతో పాటు చిరంజీవులు శిష్టు లలితాశ్రీ చంద్రజ్యోతి, కళ్యాణి సోదరీమణుల వైలన్ వాయిద్యంతో పాటు ఇంకా పలువురు విద్యార్థినులు తమ తమ విభాగాల్లో ప్రతిభను ప్రదర్శించారు. మద్దిపట్ల పరిమళ హరిప్రియ కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకొన్నది. దాతలను శిష్టు మధుసూదన్ సత్కరించారు.

## అరుణ్ ఎక్సె-9వ వార్షిక సంగీత సభలు

అరుణ్ ఎక్సెలో నిర్మాణ సంస్థవారు ఇటీవల చెన్నై మ్యూజిక్ అకాడమీ ఆడిటోరియంలో 9వ వార్షిక సంగీత సభలు విలక్షణంగా సోదరీ సోదరులు రెండు యుగళ గాత్రకచేరీలు (రంజని–గాయత్రి మరియు మల్లాది సోదరులు) పండుగ వాతావరణం ఉట్టిపడేలా నిర్వహించారు.

మల్లాది సోదరులు ఆర్ద్రత, శ్రావ్యతలతో నిండి సాంప్రదాయ బద్ధంగా గానం చేశారు. మోహనరాగంలో త్యాగరాజకీర్తన 'రామనిన్ను నమ్మినా'లోని కొన్ని ప్రత్యేక సంగతులు, తులసమ్మపై చక్కటి శ్లోకంతో ప్రారంభించి విశేషమైన స్వరకల్పనతతో ప్రదర్శించిన 'తులసీ జగజ్జనని' కీర్తన ప్రత్యేకంగా పేర్కొనదగినవి. రవికుమార్ తన గాత్రంలో 'ఆనందభైరవి'ని అద్భుతంగా ఆవిష్కరించగా, సోదరులు శ్యామశాస్త్రి ప్రసిద్ధ కీర్తన 'ఓ జగదంబ' గానం చేశారు. నెరవల్, 'కన్న తల్లి' వద్ద చేసిన స్వరకల్పన రాగానికి మెరుగులు దిద్దాయి. దీక్షితర్ 'కళ్యాణి' కీర్తన 'శివకామేశ్వరీమ్' తరువాత మీనాక్షి పంచరత్నంలోని 'శ్రీవిద్యాం శివ వామభాగ నిలయాం' సాహిత్యంతో విరుత్తం పాడుతూ కీరవాణిలో 'దేవీనీయేతునై' (పాపనాశం శివన్)తో అనుసంధానించారు. కచేరీలో 'తోడి' విస్తృతంగా గానం చేయడానికి గాయకులు ఎంచుకొన్న రాగం మంద్ర మధ్యమ స్థాయిలు శ్రీరాంప్రసాద్ సమర్థవంతంగా నిర్వహించారు. ఆలాపనలో తారస్థాయి సంచారంలో ఇరువురి ప్రదర్శన శ్లాఘనీయం. 'ఎందుకు దయరాదురా' (త్యాగరాజకీర్తన) స్వల్పవ్యవధిలో గానం చేసినా నెరవల్, త్యాగరాజనుత వద్ద చేసిన స్వరకల్పన, అందు షడ్జం ఆధారంగా చేసిన సంచారం ఎంతో శోభనిచ్చాయి. అరుదుగా కచేరీలలో వినవచ్చే 'శృంగారలహరి' (నీలాంబరి– లింగరాజ అర్సు) శ్రోతలను ఆనందింపజేసింది. వి.సంజీవ్ వైలెన్‌పై, తుంకూర్ రవిశంకర్, అలత్తూర్ రాజగణేష్ మృదంగం కంజిరాలపై అత్యంత సమర్థవంతంగా వాద్యసహకారాన్ని అందించారు.

సోదరీమణులు రంజని – గాయత్రిల గాత్రకచేరి హెచ్చు సంఖ్యలో హాజరైన సంగీత రసజ్ఞులనలరించింది. చక్కటి ప్రణాళిక వారి కార్యక్రమ విజయంలో ముఖ్య అంశంగా నిలిచింది. ముత్తయ్య భాగవతార్ కమాస్ రాగ దరువు 'మాతే మలయధ్వజ'తో ప్రారంభించి, తరువాత సారమతి రాగంలో 'అరుల వేండుమ్ తాయే (దండపాణి దేశికర్) గానం చేశారు. రంజని పూర్వికళ్యాణి ఆలాపన చేయగా 'పరలోక సాధనమే' ( త్యాగరాజు) కల్పనస్వరంతో పాడి, ముఖ్య అంశమైన 'కమలాంబికా ఆశ్రిత' (కమలాంబా నవావర్ణం – దీక్షితర్ – తోడి) చేపట్టారు. గాయత్రి గంభీరమైన రాగాలాపన ప్రధానంగా పైస్థాయి సంచారంతో చేశారు. 'సకల గురుగుహ చరణే' సాహిత్యంతో చేసిన నెరవల్ శ్రోతలను ఆహ్లాదపరచింది. మారవైరి (నాసికాభూషణి), నాన్ ఒరు విలయాట్టు, మరాఠీ అభంగ్ సోదరీమణులు గానం చేసిన మరికొన్ని అంశాలు. సహకార వాద్యాలను చారుమతీ రఘురామన్ (వయొలిన్), ఎన్.మనోజ్ శివ (మృదంగం), ఎస్.కృష్ణ (ఘటం) అందించారు.

## సంగీత స్రవంతిలో దీక్షితార్ వర్ధంతి

కాకినాడ సూర్యకళామందిరంలో ది.27.10.2019 ఆదివారం ఉదయం 8గం॥ నుండి ప్రముఖ సంగీత వాగ్గేయకారుడు నాదజ్యోతి శ్రీ ముత్తుస్వామి దీక్షితార్ వర్ధంతి సందర్భంగా దీక్షితార్ కృతుల గానం స్థానిక కళాకారులచే నిర్వహించబడినది. మొదట శ్రీమతి పుష్పారామ్మోహన్ గారి శిష్యులచే, తదుపరి శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి గారి శిష్యులచే కృతుల గానం జరిగింది. స్థానిక విద్వాంసులు శ్రీ కాకరపర్తి వీరభద్రరావు, శ్రీమతి రత్నమాల, శ్రీ అల్లంరాజు సోమేశ్వరరావు (వైలన్), శ్రీరామసమాజం తరపున ఆశ్రిత, శ్రీ జి.యస్.కె.డి. వెంకటరావు (ఫ్లూట్), శ్రీమతి చిలుకూరి సుబ్బలక్ష్మి శిష్యులు, శ్రీమతి జి.ఇంద్రాణి వారి శిష్యులు, శ్రీమతి చావలి సూర్యకుమారి–వారి శిష్యులు, శ్రీ వి.శ్రీరామచంద్రమూర్తి, వారి శిష్యులు, షేక్ రహమాన్ గారు, బాలభవన్ విద్యార్థులు, శ్రీమతి ఎ.పుష్పారామ్మోహన్, శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి, శ్రీ వాడపల్లి అనంత శ్రీనివాసకుమార్ ఫ్లూట్, పై పాల్గొన్నారు.

శ్రీ కె.టి.సుబ్బరాయన్, శ్రీ ఎం.నరసింహమూర్తి, వయోలిన్ పై శ్రీ వారణాసి శ్రీనివాస్, శ్రీ కె.సూరిబాబు, శ్రీ పి.కామేశ్వరశాస్త్రి, శ్రీ ఎ.అనిల్, శ్రీ జి.కృష్ణకాంత్ (పిఠాపురం) మృదంగం పై పాల్గొన్నారు.

విద్యార్థులు సౌమ్య, యశశ్విని, జెసింత, నందిని, హరిణి, లక్ష్మి, శ్రీజ, ఋషిత, అలేఖ్య, వైష్ణవి, అమృత, ఆశ్రిత, దీపిక, కార్తికేయ, కౌశిక్, సుమవల్లిక, ఎన్.అమృత, అనూష, ప్రజ్ఞ, గీతిక, జి.సత్యలక్ష్మి, వి.తేజశృతి, బి.ఉదయ్‌ప్రకాష్, టి.ఉమ, బాలకామేశ్వరి, వైష్ణవి, మాణిక్యాంబ, సువర్ణజ్యోతి వీణ గానంతోను హాసిత్, శివాని, వీణపై పాల్గొన్నారు. మరోబృందంలో సంతోష్, తనుశ్రీ, కీర్తి వర్షిత, మృదుల, అక్షర, తేజస్విని, ప్రతీక్ష, సంహిత, సౌమ్య, శ్రీమయి, తేజస్విని, స్వప్నశ్రీ, శ్రీలక్ష్మి, శ్రీప్రియ, సింధూజ, కార్తీక, హరిచరణి, అరుణ, సమీర, ఉదయలక్ష్మి, సత్యవతి, భవాని, రమ్యశ్రీ, భార్గవి, సుధ, వెంకటరమణ, సుమలత, శ్రీవిద్య, హైమ,

వాగ్దేవి పాల్గొన్నారు. సహకరించిన వారందరికీ శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి కృతజ్ఞతలు తెల్పారు.

## సంగీత ప్రపంచంలో మంగళంపల్లిది ప్రత్యేక శైలి

సంగీత ప్రపంచంలో పద్మవిభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఒక ప్రత్యేక శైలిని సృష్టించుకున్నారని సంగీత, సాహిత్య వేదప్రవీణ డాక్టర్ యనమండ్ర శ్రీనివాసశర్మ అన్నారు. రాజమండ్రి దానవాయిపేట పాండురంగస్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం అద్దంకి వెంకట ప్రభాకర రామచంద్రరావు నిర్వహణలో వెంకటేశ్వర ఫైనాన్స్ సౌజన్యంతో డాక్టర్ మంగళంపల్లి తృతీయ వర్ధంతి సభ నిర్వహించారు. వి.ఎస్.ఎస్.కృష్ణకుమార్, డాక్టర్ బి.ఎస్.మూర్తి, సాగి శ్రీరామచంద్ర మూర్తి తదితరులు మంగళంపల్లిని కీర్తించారు. బాలమురళి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. యనమండ్ర మాట్లాడుతూ మంగళంపల్లి సంగీతాన్ని నాద చికిత్సగా వినియోగించాలని తపించారని, సరసభావాలతోఎన్నో కృతులు చేసి రాగాలు కనిపెట్టారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళారత్న అశోక్ గురజాల శిష్య బృందంతో నిర్వహించిన కర్ణాటక శాస్త్రీయ వయోలిన్ సమ్మేళనం అలరించింది. శ్రీసత్య రుద్రాక్ష రాఘవ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మృదంగ విద్వాన్ రాయప్రోలు దినకర్ మృదంగ సహకారం అందించారు. అనంతరం మండా కృష్ణమోహన్ గాత్రకచేరి ఆకట్టుకుంది. దీనికి విష్ణుభట్ల శివాని వయోలిన్‌పై కె.యోగీష్ మృదంగంపై, సరస్వతుల హనుమంతరావు ఘటంపై సహకారం అందించారు. కె.కె.యాడ్స్ రాంపల్లి కృష్ణసాయి స్వాగత వచనాలు పలికారు.

## 'కేళిక'

## శాస్త్రీయ నృత్యకళాకారుల సంక్షేమ సమాఖ్య, కాకినాడ

### వారి నెలవారీ సాంస్కృతిక కార్యక్రమం

నృత్యసమాఖ్య, కాకినాడ ఏర్పడి 4 సంవత్సరాలు దాటింది. కాకినాడలో వున్న వివిధ నాట్యసంస్థలు (సుమారు 25) ఒక్కటిగా కలసి 36మంది నాట్యాచార్యులలో నృత్య సమాఖ్యగా ఏర్పడి ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వాటిలో ముఖ్యమైనవి :వృద్ధ నృత్య కళాకారులకు 1,000/- పింఛనుగా ప్రతినెలా అందచేస్తున్నారు.

మాఘపౌర్ణమి భరతముని జయంతిగా సుమారు 12గంటల పాటు వివిధ నాట్యసంస్థలు తమ విద్యార్థులతో నిర్విరామ నృత్యప్రదర్శన ఇస్తున్నారు. ఇందులో ఈ సంవత్సరం 450మంది విద్యార్థులు పాల్గొనటం విశేషం.

స్వర్గీయ శ్రీ ఆనెం లక్ష్మణరావు నృత్యనీరాజనం 12 గంII నృత్య కార్యక్రమం ప్రతీసంవత్సరం (సుమారు 40 కళాసంస్థలు పాల్గొనటం విశేషం) నిర్వహిస్తున్నారు.

ఆర్థిక యిబ్బందిలో ఉంటూ చేయూత తప్పనిసరి అయిన వారికి సంస్థ వారి అందుబాటులో ఉన్న సహకారాలు అందిస్తున్నది.

సత్కళావాహినితో కలసి నెలవారీ నృత్య సంగీత కార్యక్రమం నిర్వహిస్తున్నది.ప్రస్తుతం మరో ముందడుగుగా 'నెలవారీ సాంస్కృతిక కార్యక్రమం' స్థానిక భానుగుడిలో ఉన్న 'శ్రీ అయ్యప్పస్వామివారి దేవాలయం'లో నిర్వహించారు. ఈనెల 15వ తేదీ శుక్రవారం దీని ప్రారంభోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. దీనిలో కాకినాడలో ఉన్న వివిధ నాట్యసంస్థలు వారి విద్యార్థులతో పాటు స్వయంగా కొంతమంది నాట్యాచార్యులు కూడా తమ నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించారు.

ఈ కార్యక్రమమునకు ఈ కార్యక్రమ ప్రోత్సాహకులు శ్రీమతి భార్గవి రామకృష్ణ (యస్.ఆర్.స్కూల్స్ అధినేత), శ్రీ ఎన్.బద్రిగారు (నర్తనబాల ఎన్.హిమజ మెమోరియల్ ట్రస్ట్), కాకినాడ. శ్రీ ఇ.వి.వి.కృష్ణమాచార్యులు (సత్కళావాహిని) శ్రీ మునుగంటి వెంకటరావుగారు (గానకళ సంపాదకులు) పేరమ్‌గ్రూప్ అధినేత శ్రీ శ్రీహరి, కాకినాడకు చెందిన సుప్రసిద్ధ నాట్యాచార్యులు నటరాజ రామకృష్ణగారు, బి.సత్యనారాయణగారు (బాబ్జి), మురళీమోహన్, శ్రీమతి రాయవరపు సత్యభామ పాల్గొని తమ ఆశీస్సులు అందజేశారు. అనంతరం నృత్యప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. యిందులో స్వరనర్తన - శ్రీమతి లక్ష్మీశాంతి గారి కుమార్తె -చిII ఆరభి- భజమానస; కుమారి దుషీరా (నాట్య ఉపాధ్యాయిని) - శివకైవార నర్తనం; మంజీర నాట్యాలయం- శ్రీ పి.దుర్గారావు (నాట్యచార్యులు) - ప్రహ్లాదపట్టాభిషేకం; లలితానృత్యనికేతన్- శ్రీమతి లలితానాయుడు (నాట్యఉపాధ్యాయిని) -అష్టపది; శ్రీ నటరాజకళామందిర్ - నాట్యాచార్య శ్రీ ఆనెం ప్రసాద్ శిష్యబృందం; నృత్యాంజలి- నాట్యాచార్యులు శ్రీ హరిలోకేష్ శర్మ, కృష్ణవేణి శిష్యబృందం; శ్రీ పర్ణికా నృత్యాంజలి : నాట్యాచార్యులు శ్రీ మల్లిఖార్జున్, శ్రీమతి సౌమ్యల శిష్యబృందం; భగవతి నృత్యాంజలి : నాట్యాచార్యులు శ్రీమతి యు.జగజ్యోతి గారి శిష్యబృందం; జగన్మాత నాట్యాలయం - నాట్యాచారిణి శ్రీమతి సత్యవతి గారి శిష్యబృందం; శ్రీ అన్నపూర్ణా నృత్యనికేతన్ - నాట్యాచార్య శ్రీ వరప్రసాద్ గారి శిష్యబృందం; నాట్యభారతి - నాట్యాచార్యులు శ్రీమతి ఆకెళ్ళ పద్మావతి కుమార్తె శ్రీరామరక్షిత; లలిత కళానికేతన్ - నాట్యాచారిణి శ్రీమతి విజయకుమారి కుమార్తె కుIIఈశ్వరి; నాట్యాచారిణి శ్రీమతి సుభాషిణి శిష్యబృందం; శ్రీ సూర్యానృత్య నికేతన్ - నాట్యాచారిణి శ్రీమతి ఎమ్.మహాలక్ష్మి గారి శిష్యబృందం - శ్రీశారదాంబ సుమారు 40మంది విద్యార్థులు, 25మంది నాట్యాచార్యులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నృత్య సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఓ.వి.ఎన్.వరప్రసాద్ అధ్యక్షత వహించారు. అనంతరం విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.

## అమలాపురం శ్రీభారతీగానసభ 33వ వార్షికోత్సవం

శ్రీ భారతీ గానసభ 33వ వార్షికోత్సవ సభరసరంజకంగా సాగినది. యస్.యస్.నాయుడులేఅవుట్‌లో సభ వ్యవస్థాపకుడు ప్రధాన కార్యదర్శి రేకపల్లి శ్రీనివాస మూర్తి ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనేకమంది సంగీత అభిమానులు పాల్గొన్నారు. శ్రీమతి లలిత జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమములో శ్రీమతి గొల్లకొట నాగకమల, శ్రీమతి రేకపల్లి మహలక్ష్మి, గంటి దత్తాత్రేయ శర్మ, ఎఱ్ఱమిల్లి పాండురంగారావు, శ్రీ పిల్లాప్రగడ పరమహంసలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సంగీత కచేరీలో సామర్లకోటకు చెందిన బందరు వీరబాబు క్లారినేట్ కచేరీవీనుల విందుగా జరిగినది. మహేంద్రవాడ నరసింహమూర్తి వాయిలీనంపైన, అనపిండి అనిల్ కుమార్ మృదంగంపైన ప్రతిభావంతంగా సహకరించినారు. ఆద్యంతంరక్తికట్టిన ఈ సంగీత కచేరీలో నవరాగ మాలిక వర్ణం, హంసధ్వని రాగంలో వినాయక, జయంతి శ్రీ రాగంలో మరుగేలరా, జింగ్లారాగంలో అనాథుడను గాను, శ్రీరాగంలో ఎందరో మహనుభావులు, హంసనాదం రాగంలో బంటురీతి, అభేరిరాగంలో నగుమోము, కీరవాణి రాగంలో అంబవాణి, సింధుభైరవిరాగంలో వెంకటాచలనిలయం, బేహాగ్‌రాగంలో నారాయణతేనమోనమో, ఆహూతుల మెప్పును పొందినవి. ఎఱ్ఱమిల్లి పాండురంగారావు, పేరిలక్ష్మీనరసింహంచల్లా బిందు మాధవరావు కళాకారులను శాలువాలతో సత్కరించారు. డా॥ ప్రాచనపెద్దికామసత్యనారాయణ, ఎన్నో దశాబ్దాలుగా సంగీత సాహిత్య సభలను నిర్వహిస్తూ కళారంగానికి రేకపల్లి చేస్తున్న అవిశ్రాంత కృషిని అభినందిస్తూ ప్రసంగించారు. ఇంకా ఈ సభలో శ్రీపుత్సా కృష్ణకామేశ్వరవంగవేటి గురునాథరాజు షాహిరా షకీలా సోదరీమణులు మొదలగువారు పాల్గొన్నారు. సంగీత, సాహిత్యాల విశిష్టత గురించి, వాటిని మోక్షమార్గంగా తీసుకుని లోకానికి మార్గదర్శకులైన అన్నమయ్య శ్రీరామదాసు, శ్రీత్యాగయ్య మొదలైన వాగ్గేయకారుల గురించి, వారందించిన సాహిత్యం గురించి తెలిపిన భక్తి జ్ఞానవైరాగ్యాల గురించి, కోనసీమకు చెందిన ప్రసిద్ధ వాగ్గేయకారులు డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, శ్రీ ప్రయాగరంగదాసు శ్రీ కొచ్చర్లకోట రామరాజు, శ్రీపారుపూడి చలమయ్య శాస్త్రి గారల సంగీత సాహిత్యసేవల గురించి ఇంకాజగన్నాథపండితరాయల గురించి రేకపల్లి వివరించి ఆహూతుల మన్ననలు పొందారు. ప్రసాదవితరణతో సభముగిసింది.

**– కాకపల్లి శ్రీనివాసమూర్తి , శ్రీ భారతీగానసభ, అమలాపురం..**

## కాశిలో శాంకరీ నాట్యస్థల్, హైదరాబాద్

కాశీ విశ్వనాధుని సమక్షంలో పవిత్రగంగానదీ తీరం ఒడ్డున హైదరాబాద్ నుండి విచ్చేసిన శాంకరీ నాట్యస్థల్ కళాకారులు చేసిన నృత్య రూపకం ప్రేక్షకులను అలరించింది. శ్రీమతి విజయవల్లి భరద్వాజ్ నేతృత్వంలో సుమారు 30 మంది కళాకారులు తమ నృత్యాన్ని ప్రదర్శించారు. నవంబర్ 11వ తారీకున అస్సి ఘాట్‌లో ప్రదర్శించిన 'పార్వతి కళ్యాణం' నృత్య రూపకం ఆహుతులను అలరించగా దేవ్ దీపావళి (కార్తీక పౌర్ణమి) నవంబర్ 12న ఛౌకీ ఘాట్‌లో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో భాగంగా కళాకారులు పలు నృత్య అంశాలను కనుల విందుగా ప్రదర్శించారు. నాట్య సరస్వతి, నట్టువంగ కోవిద బిరుదులను పొందిన శ్రీమతి విజయవల్లి భరద్వాజ్ గారి నేతృత్వంలో కళాకారులు ప్రదర్శించిన భక్త మార్కండేయ, గంగా గౌరీ సంవాదం, అర్ధనారీశ్వరం, నవ దుర్గల నృత్య రూపకాలు సాక్షాత్తు ఆవిశ్వనాథుడే స్వయంగా వీక్షించటానికి గంగానదీ తీరానికి విచ్చేశాడా అన్నంత వీనుల విందుగా, కనుల పండగగా సాగింది. కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు ప్రశంసల జల్లులను కురిపించారు. ఆశీర్వాద పూర్వక వచనాలతో కళాకారులను ప్రసంసించారు. నిండు చంద్రుని నీడలో కార్తీక దీపాల వెలుగులో కళాకారులు చేసిన నృత్యానికి నటరాజ స్వామి ఆశీర్వాదం తోడవటంతో పాటుగా శ్రీమతి విజయవల్లి భరద్వాజ్ గాత్ర సంగీతానికి సంగీత సరస్వతి పరవళ్లు తొక్కింది.

వయోలిన్‌పై పురిహెళ్ళ భరద్వాజ్, మృదంగంపై వేమూరి వాసుదేవ మూర్తి వాయిద్య సహకారం అందించగా విజయవల్లి భరద్వాజ్ గాత్ర సమ్మోహనం గంగా ప్రవాహంలా సాగింది. గూడ మనీష, సాయి సాత్విక్ భాగవతం, చట్లపల్లి శ్రావణి, కోడబోయిన కౌశికి, హృతిక కంచర్ల, వాత్సల్య సాదు, వినూత్న తుపాకుల, సరోజ పెద్ది ఇలా ముప్పై మంది శిష్య బృందంతో శ్రీమతి విజయవల్లి భరద్వాజ్ కాశీలో నృత్య ప్రదర్శనను దిగ్విజయంగా ప్రదర్శించారు.

## సరస్వతీ గానసభ, కాకినాడ

వారి ప్రత్యేక సంగీత కార్యక్రమాలలో భాగంగా 16.11.2019న శ్రీ అభిషేక్ రఘురామ్ గాత్రకచేరీ చురుకుగా – దుడుకుగా సాగింది. బి.యు.గణేష్ ప్రసాద్ మృదంగం, శ్రీ అర్జునకుమార్ వయోలిన్‌పై సహకరించారు. చలమేల చేసేవయ్య – వర్ణం, పలుకవేమినాదైవమా – పూర్ణచంద్రిక,ఎంతముద్దోఎంత సొగసో–బిందుమాలిని ఎంతవారలైన దగ్గర–నెఅవు, పంచరత్న కీర్తన–సాధించెనే ఆరభిలో, ఇట్టి యోచనలు చేసేవురా! ఆలాపన, స్వరం, మోహనలో 'సదాపదసరోజములనమ్మితి సరిగ దైవముగదా!' సాహిత్యం, రామచంద్రుడితడుతో ముగించారు.

రెండవరోజు 17న క్రాంతి నారాయణ్ బృందం కూచిపూడి నృత్యాంశాలను ప్రదర్శించారు. సంగీత విదుషి శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి కళాకారులను సత్కరించారు. ఈ క్రింది అంశాలను కళాకారులు చక్కగా ప్రదర్శించారు.

కొనుమిదే గణపతి – క్రాంతి నారాయణ్, కేదార్‌నాథ్

నృత్యదర్శకత్వం – కళారత్న గురు వెంపటి రవిశంకర్‌గారు

బ్రహ్మాంజలి – తేజేశ్వర్, అశ్విత– నృత్యదర్శకత్వం – వెంపటి చిన్న సత్యంగారు; ఘుంఘుం తనన – తేజేశ్వర్, అశ్విత, ప్రద్యూత్ నృత్యదర్శకత్వం – వెంపటి చిన్నసత్యంగారు; అమృతమధనం – కేదార్‌నాథ్; రామాయణ శబ్దం – తేజేశ్వర్ – నృత్యదర్శకత్వం – వెంపటి చిన్నసత్యంగారు; బృందవన నిలయే – ప్రద్యూత్–నృత్య దర్శకత్వం – చిన్నసత్యం; ఒకపరికొకపరి–క్రాంతినారాయణ్ –నృత్య దర్శకత్వం – పద్మశ్రీ డా॥శోభానాయుడు గారు

జయము జయము – కేదార్‌నాథ్, అశ్విత, ప్రద్యూత్ నృత్యదర్శకత్వము–వెంపటి చిన్నసత్యంగారు; శివోహం – తేజేశ్వర్; కామాక్షిస్తుతి – అశ్విత– నృత్యదర్శకత్వం – బిస్మిల్లా అవార్డు గ్రహీత వేదాంతం సత్యనరసింహశాస్త్రిగారు.

సరస్వతీ గానసభ కార్యవర్గసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు. సహకార్యదర్శి శ్రీ సి.యస్.కళాకారులను పరిచయం చేశారు. గౌ॥ అధ్యక్షులు శ్రీ బాదం మాధవరావు, చైర్మన్ శ్రీ కొమ్మిరెడ్డి శ్రీరామనరసింగరావు, అధ్యక్షులు శ్రీ కె.వి.యన్.ఆంజనేయమూర్తి శ్రీమతి ఎల్.శేషుకుమారి, సి.హెచ్.సూర్యకుమారి వి.వి.వి.జగన్నాథసుబ్బారావు, శ్రీ సి.రంగనాథరావు, ఆశ్రమరాజుగారు తదితరులు సభా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## కళాసాగరం-సికింద్రాబాద్

వారు నిర్వహించిన నెలవారీ సంగీత సభలో భాగంగా విజయవాడ నుండి మల్లాది సింధు రాజేశ్వరి (ప్రముఖ సంగీత విద్వాంసులు మల్లాది రవికుమార్ గారి కుమార్తె) గాత్ర సంగీత కచేరి అక్టోబరు 26వ తేదీన జరిగింది. సింధు రాగేశ్వరి తన సంగీత కచేరిని తోడి అట తాళ వర్ణంతో ప్రారంభించి తదుపరి మైసూర్ వాసుదేవాచార్యకీర్తన గౌళ రాగంలో ప్రణమామ్యహం శ్రీ గౌరీ సుతం, అనే కీర్తన వినాయకుని స్మరిస్తూ ఆ తర్వాత ఆందోళిక రాగంలో రాగ సుధా రస అనే త్యాగరాజస్వామి కీర్తన అత్యంత రమణీయంగా పాడింది. ఆ తర్వాత సుబ్బరాయ శాస్త్రి వారి రచన శంకరి నీవే అనే కృతి బేగడ రాగం స్వరకల్పనతో ఆ కీర్తన అమ్మవారిని స్మరిస్తూ గానం చేసింది. తదుపరి మాతంగీ శ్రీరాజరాజేశ్వరీ అనే రామప్రియ రాగ కీర్తన ముత్తుస్వామి దీక్షితుల వారి రచన గానం చేసింది ఆ తరువాత క్రపధానాంశంగా రామానీ యెడ త్యాగరాజ స్వామి వారి రచన ఖరహరప్రియ రాగాలాపన నెరవు స్వరకల్పన అత్యంత మనోహరంగా గానం చేసింది ఆ తర్వాత ఎదుటనున్నాడు వీడే భుజంగిని రాగ అన్నమాచార్య కీర్తన, రారా నా వెన్నముద్ద గోపాల కమాస్ రాగంలో రామదాసు వారి రచన, దేశ్ రాగంలో లూల్గుడి. జి.జయరామన్ గారి తిల్లానాతో సంగీత కచేరి ముగిసింది. ఈమెకి వయోలిన్‌పై విష్ణుభొట్ల శివాని సహకరించగా మృదంగముపై మల్లాది శివానంద యశస్వి సహకరించారు. శివానంద్ యశస్వి సంగీత కచేరీకి వాయించే పద్ధతి ఆహూతులను ఎంతగానో ఆకట్టుకుంది.

## 'కులపతి'కి చాగంటి విశిష్టపురస్కారం

'ప్రవచన శిరోమణి' శ్రీచాగంటి కోటేశ్వరరావు మహోదయుల పేరిట విశాఖలో స్థాపించబడిన 'చాగంటి సత్సంగం' ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో శ్రీ కోటేశ్వరరావు గారిచే 'శ్రీమద్భాగవతాంతర్గత ప్రార్థనలు – వైశిష్ట్యము' అంశంపై ప్రవచనం ఏర్పాటు కావించబడింది.

ఈ సందర్భంగా 23.11.19న విశాఖ 'సంగీతజనకులం' అధిపతులు పూజ్యగురు దేవులు శ్రీ ఇంద్రగంటి వెంకటలక్ష్మణశాస్త్రి గారికి (ఐ.వి.ఎల్.శాస్త్రి) శ్రీ చాగంటి విశిష్టపురస్కారము 2019 అవార్డు పత్రిక, సువర్ణకంకణము శ్రీ చాగంటి వారిచే అందజేయడం జరిగింది. శిష్యులు శ్రీ పి.దుర్గారావు దంపతులు శ్రీ శాస్త్రిగార్కి పాదపూజ నిర్వహించారు. చాగంటి సత్సంగం కార్యదర్శి పి.అనంతరామాచారి చాగంటి విశేష పురస్కార పత్రాన్ని శాస్త్రికి అందజేశారు.

భగవంతుని రక్షణకు మించినది ఈలోకంలో మరెక్కడా లేదని, మనిషి అన్నాక జీవితంలో కష్టసుఖాలు తప్పవని వాటిని ఎదుర్కోగలిగినప్పుడే జీవితం అంటే ఏమిటో తెలుస్తుందని, ఊపిరి ఆగిపోతే అన్ని బంధాలు తెగిపోతాయని, ఎన్ని జన్మలెత్తినా తెగని బంధం భగవంతునితోనేని తెలిపారు. పలు జన్మలు పొందడం కంటే ఇదే చివరి జన్మగా మోక్షాన్ని అనుగ్రహించమని పరమాత్మను వేడుకోవాలని, పుట్టుకతోనే అనేక రకాల అనుబంధాలు ఏర్పడతాయని.. అట్టి అనుబంధాలు నెమ్మదిగా తొలగించుకుని పరమాత్ముని చేరుకోవాలని చెప్పారు శ్రీ చాగంటి

## స్వరవాహిని కల్చరల్ ట్రస్ట్‌వారు

వారి మొదటి వార్షిక సంగీత ఉత్సవం సైనిక్‌పురిలోని విజయగణపతి ఆలయంలోని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీ మహాభాష్యం చిత్తరంజన్‌గారు గౌరవ అతిధిగా శ్రీమతి పద్మాకళ్యాణ్, (సంచలనా స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకురాలు) మరియు ప్రత్యేక అతిధిగా శ్రీమతి వై.రమాప్రభగారు (కార్యదర్శి, ఆంధ్రమహిళాసభ, సంగీత విభాగం)విచ్చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు నిర్వహించిన సంగీత పోటీల్లో విజేతలుగా నిలిచిన శ్రీమతి రామలక్ష్మి గణనిక, కుమారి శారదా రసజ్ఞ, కుమారి శ్రీనిధిల గాత్ర కచేరీలతో ప్రారంభమయింది. తరువాత స్వరవాహిని సంగీతాలయం వారి విద్యార్థులు శ్రీ సత్తిరాజు వేణుమాధవ్ గారికి నివాళిగా వారు స్వరపరిచిన అన్నమాచార్య కీర్తనలు గానం చేశారు.

కార్యక్రమంలో ముఖ్యభాగంగా శ్రీమతి తనికెళ్ళ చంద్రభానుగారి గాత్ర కచేరీ శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంది. ఆమెతనకచేరీలో దయజూడసమయమిదె–జగన్మోహిని రాగంలో, శంకర మహాదేవ, కాశీ విశాలాక్షి, ఉపచారములను, విశ్వేశ్వర దర్శనకర్, యమునా కల్యాణిలో లాల్గుడి వారి తిల్లానా అంశాలు పాడారు. ఈ కార్యక్రమం ఆద్యంతం సంగీత ప్రియులందరినీ ఆకట్టుకునే విధంగా అత్యంత వైభవంగా నిర్వహించబడింది.

# కార్తికేయ గానసభ (రి) దశమ వార్షిక సంగీతోత్సవం

నెలవారీ సంగీత సభలు, జాతీయ స్థాయి యువజనోత్సవాలు, వార్షిక సంగీతోత్సవాలు, సంగీతంపై కార్యశాలలు వంటి ఆసక్తికర అంశాలతో యధా శక్తి సంగీత సేవను అందిస్తున్న ఎస్.కె.జి.యస్. 'సంగీత విదుషి' శ్రీమతి దుడ్డు రాధిక, శ్రీగణపతి మూర్తిల నేతృత్వంలో 16నవంబరు నుండి 20 వరకు 5రోజులు దశమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సంవత్సరం నుండి సభ పేరున 'నాదతేజోనిధి' పురస్కారం ప్రవేశపెట్టింది. సంగీతంపై సోదాహరణ ప్రసంగాలనూ ఏర్పాటు చేసింది. ప్రారంభోత్సవంలో సీనియర్ సంగీత విద్వాంసులను సత్కరించి యువవిద్వాంసులకు ప్రోత్సాహక సత్కారం చేసింది. వివిధ సంగీత అంశాలలో గెలుపొందిన పోటీదారులకు (70మందికిపైగా) బహుమతులను అందజేయడం జరిగింది.

కీర్తిగాంచిన విద్వాంసులతో సదస్సు నిర్వహణ జరిగిన అనంతరం శ్రీమతి ఎ.దుర్గాభవాని, హేమాద్రిచంద్రకాంత్‌ల వయోలిన్ యుగళకచేరీ కొమ్మాజోశ్యుల సద్గురుచరణ్, శ్రీరంగం హరికిశోర్ (కంజిర) సహకారంతోసాగింది. వాతాపిగణపతిం; ఆరభిలో సాధించెనే; తెలియలేరు రామా, ధేనుకరాగ త్యాగరాజని రచన; గరుడగమన సమయమిదై అంశాలు సరోజదళనేతి చక్కనిరాగాలాపన స్వరం, విలంబ – ప్రస్తారాలతో, రాగమాలికగా (కానడి, కాపి, బిందు మాలిని, హమీర్ కల్యాణిరాగాలు) అలరించింది. రఘుపతి రాఘవ రాజారాం చివరి అంశం. రెండవరోజు సా॥5.30కి విదుషి శ్రీమతి మృదుల అశ్విన్ 'బ్రహ్మశ్రీ కొల్లేగాల్ సుబ్రహ్మణ్యం గారి 'శ్రీవిద్యోపాసనా కృతుల'పై విశేషమైన సోదాహరణ ప్రసంగం చేశారు.

అనంతరం ఎ.యస్.మురళి గాత్ర సంగీత సభ బి.ఎస్.నారాయణవైలన్‌పై, వి.కమలాకరరావు మృదంగంపై ఎమ్.హరిబాబు ఘటంపై సహకరించగా జరిగింది. నాదనామక్రియ అంశం ఇంతపరాకా – నెఱవు – దురిత స్వరకల్పనలతో పాడి, మా కేలరా విచారము, బిరాన బ్రోవ ఇదే-కల్యాణిలో పంచనద అయ్యర్ రచన రాగాలాపన 'నీపాదపంకజము' సాహిత్యం దగ్గర నెఱవు; ఎందునుండి వెడలితివో; నరసింహ ఆగచ్ఛ-మోహనలో దీక్షితర్ కృతి, రామా! నీ యెడ -ఖరహరప్రియ ప్రధాన అంశంగా విస్తారమైన రాగాలాపన నెఱవు (తనసౌఖ్యము) విలంబ-దురితాలలో స్వరకల్పన, తమిళ అంశంతో ముగింపుచేశారు.

మూడవ రోజు త్యాగరాజుని రచనలలోని తాత్త్విక అంశాలు అంశంపై శ్రీ ఎస్.సి.పార్థసారధి సోదాహరణ ప్రసంగం సాధికారంగా సాగింది. శ్రీ ఆర్.దినకర్ వైలన్‌పై శ్రీ పి.జయభాస్కర్ మృదంగంపై బి.జనార్ధన్ ఘటంపై సహకరించగా శ్రీమతి దుడ్డు రాధిక గాత్ర సంగీతసభ చక్కగా జరిగింది. మహాగణపతిం, రార మాయింటి దాకా; ఏమిదోవబల్కుమా సారంగరాగత్యాగరాజ అంశం. కొద్దిరాగాలాపనతో; కాంభోజిలో 'ఎవరిమాట విన్నావో' రాగం విస్తారంగా ఆలపించి 'భక్తపరాధీనుడనుచు' దగ్గర చక్కని నెఱవు చూపించి స్వరకల్పన విస్తృతంగా చేశారు. సరసినాభ సోదరి – నాగగాంధారి; త్రిశ్రజాతి త్రిపుట తాళం – ద్వినదపల్లవిని పూర్వాంగం సంకీర్ణగతిలోను ఉత్తరాంగాన్ని ఖండగతిలోను వీనుల వేడుకగా సమర్పించారు.

**సాహిత్యం :** దేవి మామధుర మీనాక్షి – సతతము బ్రోవవే; ఈశ్వరీ! జగదీశ్వరి – పరమేశ్వరి!...'

భజరేశ్రీరామం'; పురందరదాస రచన 'బందదెల్ల' వినిపించి ముగించారు.

ప్రక్కవాయిద్య సహకారం తగినట్లుగా – సమతూకంగా నడచింది.

నాల్గవ రోజు 'వేణుగాన' జుగల్‌బంది అభోగిరాగ వర్ణంతో మొదలుపెట్టారు ప్రణీష్ – ప్రవీణ్‌గోడ్‌ఖిండి (బెంగుళూరు) ఎమ్.కె.ప్రణీష్ కర్ణాటకంలో శంభోమహదేవ; రాగ్ జోగ్‌లో ఆలాపన స్వరకల్పనలతో ప్రవీణ్ ఒక అంశం. దురితమైన అంశం కదనకుతూహలంలో ఒకటి వినిపించి – కర్ణాటక హిందుస్థానీ రాగాలలో కీరవాణి రాగం ఆధారంగా మరొక చక్కని అంశాని వినిపించారు. రాగం తానం పల్లవిగా యమునా కల్యాణిలో 'కృష్ణనీబేగనే బారో' అంశం బృందమంతా మధురంగా వినిపించారు. 'భాగ్యదలక్ష్మీబారమ్మా' చివరి అంశంగా మధ్యమావతి అయింది.

ఐదవరోజు ఉత్సవాల చివరి రోజు – ఐశ్వర్య విద్యా రఘునాథ్ ఆర్.దినకర్ వైలన్; పారుపల్లి యస్.ఫల్గుణ్ మృదంగం, బి.జనార్ధన్ ఘటం సహకారాలతో సాగింది. రాగభావాన్ని సూచ్యం చేసే ఆలాపనతో సావేరి వర్ణం, ఖమాస్‌లో సీతాపతే – స్వరం, నెఱవులతో; మామవమీనాక్షి – వరాళి – దీక్షితార్ కృతి నెఱవుతో, విళంబ-దురితాలలో స్వరకల్పన; ఆహిరిలో 'మాయమ్మా అని' శ్యామశాస్త్రి కృతి లఘురాగాలాపనతో; నెనరుంచినాను; ఖరహరప్రియ ప్రధాన అంశంగా విస్తారమైన రాగాలాపన – 'కంటికి సుందర' అన్నచోట నెఱవుచూపుతూ రెండుస్థాయిలలోను స్వరకల్పన చేసి అలరించారు. నీలాంబరిలో మాధవమామవదేవా; భావయామి గోపాలం, మంగళంతో కచేరీ సంపన్నమైనది.

## సంగీత విద్వత్సభ, కాకినాడ
## సంక్రాంతిగానసభలు

**19.1.20** ఆదివారం
శ్రీమతి గాయత్రి వెంకటరాఘవన్- చెన్నై - గానం
**20.1.20** సోమవారం
శ్రీ అశ్వత్థ నారాయణ్- చెన్నై - గానం
**21.1.20** మంగళవారం
శ్రీమతి వసుధ రవి-చెన్నై - గానం
**22.1.20** బుధవారం
శ్రీ అభిలాష్ -చెన్నై - గానం
**23.1.20** గురువారం
శ్రీ ఇ.జె.జనార్థన్ - చెన్నై - శాక్సోఫోన్
**24.1.20** శుక్రవారం
శ్రీ మైథిలీ అనూప్ & బృందం- మోహినీయాట్టం
**25.1.20** శనివారం
శ్రీమతులు ప్రియ సోదరీమణులు -చెన్నై - గానం
**26.1.20** ఆదివారం
శ్రీమతి వారణాసి అరుణరేఖ- ముంబాయి-కూచిపూడి నృత్యం
**27.1.20** సోమవారం
'ప్రవాహం'-చెన్నై-వీణ-వేణువు-వయోలిన్-మహిళామణుల బృంద కార్యక్రమం
**28.1.20** మంగళవారం
శ్రీ ప్రసన్న వెంకటరామన్ - -చెన్నై - గానం

## సంగీత విద్వత్సభ (రి), కాకినాడ

74వ వార్షికోత్సవ సంక్రాంతి గాన సభలలో భాగంగా రాష్ట్రస్థాయి **గాత్ర, వీణా వాద్య పోటీలు** జనవరి 26వ తేది ఆదివారం ఉదయం 9గంటల నుండి. జూనియర్, సీనియర్ విభాగాలు : 16 సంవత్సరముల లోపు బాలబాలికలు జూనియర్లు గాను, 17 సం॥ల నుండి 26 సం॥ లోపువారు సీనియర్లు గాను పరిగణింపబడుదురు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో నివసించే అభ్యర్థులే పాల్గొనడానికి అర్హులు.

నిబంధనలు : జూనియర్ విభాగం : ఆదితాళవర్ణం రెండవ కాలంలో పాడవలెను/ వాయించవలెను.

మూర్తి త్రయం కృతులలో కనీసం ఇద్దరి కృతులు అందజేసి అందులో న్యాయనిర్ణేతలు కోరిన కృతిని పాడవలెను/ వాయించవలెను.

నిబంధనలు : సీనియర్ విభాగం : ఆదితాళ వర్ణం రెండుకాలాలలో పాడవలెను / వాయించవలెను.

మూర్తి త్రయం కృతులలో కనీసం యిద్దరి కృతులు మరియు స్వాతి తిరునాళ్ వారి కృతి అందజేసి అందులో న్యాయనిర్ణేతలు కోరిన కృతిని పాడవలెను / వాయించవలెను. తప్పని సరిగా రాగాలాపన, నెరవల్, స్వర కల్పన ప్రదర్శింపవలెను.

బహుమతులు : జూనియర్లు : గాత్ర-వీణ విభాగం
ప్రథమ-2,000/-,ద్వితీయ-1,500/-, తృతీయ-1,000/-
సీనియర్లు : గాత్ర-వీణ విభాగం
ప్రథమ-4,000/-,ద్వితీయ-3,000/-, తృతీయ-2,000/-
వేదిక : సూర్యకళామందిరం, సినిమా రోడ్, మునిసిపల్ ఆఫీసు యెదురుగా, కాకినాడ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు **940149002, 9441011668, 9246049046**

**సంగీత గురువులకు నమస్కరిస్తూ, ఈ పోటీలకు మీ శిష్యులను పంపించ వలసిందిగా కోరుతున్నాము.**

వక్కలంక రామకృష్ణ, కార్యదర్శి

## సంగీతం..సార్వజనీన భాష

ఏ ఖండమైనా.. ఏ దేశమైనా.. ఏ సంస్కృతైనా.. సంగీతం ఇచ్చే సందేశం సార్వజనీనమైంది!! అమెరికాలోని హార్వర్డ్ వర్సిటీ శాస్త్రవేత్తల తాజా అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. ఇందుకోసం వారు రీళ్ల కాలం నుంచి నేటి డిజిటల్ రికార్డుల యుగం దాకా వివిధ రూపాల సాంకేతిక సాధనాల్లో నిక్షిప్తమైన 5వేల 'పాటలను సేకరించారు. జోల పాటలు, భక్తిగీతాలు, ప్రేమ గీతాలూ ఆ జాబితాలో ఉన్నాయి. ప్రపంచంలోని 30 వేర్వేరు భౌగోళిక ప్రాంతాలు.. 60విభిన్న సంస్కృతులకు చెందిన ఈ పాటల భావార్థాలు, వాటికి జత కలిపిన సంగీత కూర్పు ఆధారంగా ప్రజల మానసిక స్థితిగతులను అంచనా వేసే ప్రయత్నం చేశారు. ఈవివరాల ఆధారంగా సంగీతాన్ని మానవాళి సార్వజనీన భాషగా పరిగణించవచ్చని ప్రకటించారు.

## సిసిఆర్‌టి, ఢిల్లీ

భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సిసిఆర్‌టి) 2019-20 సంవత్సరానికి పలు కళల్లో ప్రావీణ్యం ఉన్న యువ కళాకారులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తోంది. స్కాలర్‌షిప్‌ల సంఖ్య : 400 కళలు : సంప్రదాయ సంగీతం, సంప్రదాయ నృత్యం, నాటకం, మైమ్, చిత్రకళ, జానపదం, లైట్ క్లాసికల్ మ్యూజిక్. ఆర్థిక సాయం : నెలకు రూ.అయిదు వేలు. అర్హత : సంబంధిత కళలో డిప్లొమా / డిగ్రీ ఉత్తీర్ణత, శిక్షణ సర్టిఫికెట్. ఎంపిక విధానం : ఇంటర్వ్యూ / ప్రదర్శన ఆధారంగా దరఖాస్తు విధానం : ఆన్‌లైన్ చివరి తేదీ : డిసెంబరు 5, వెబ్‌సైట్ : http : // www.ccrtindia.gov.in

## సామగానలహరి, నరసాపురం పశ్చిమగోదావరిజిల్లా



ఈ సంగీత సంస్థ తృతీయ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం అంగర ప్రియాంక ప్రార్ధనతో ప్రారంభమయింది. తదుపరి కార్యక్రమంగా శ్రీమతి వల్లూరి సరస్వతి (ఆచంట) గాత్రకచేరీ జరిగింది. వైలన్‌పై శ్రీమతి మాధవి మృదంగంపై శ్రీ సుబ్బారావు (భీమవరం) సహకరించారు. ముందుగా అభోగి వర్ణం భజరేమానస, వల్లీనాయక, అఖిలాండేశ్వరి, శంభోమహాదేవ, ప్రక్కల నిలబడి, భోగీంద్రశాయినం, భావయామి గోపాల బాలం, నందనందన, వరలీల గానలోల, ఆరభి మంగళంతో ముగిసింది. కచేరీ ఆద్యంతం వీనులవిందుగా సాగింది.

**రాష్ట్ర స్థాయి కర్ణాటక సంగీత, క్విజ్ పోటీలు**

**నాదనిధి బి.వి.కె. కళాశాల, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో 2020 జనవరి 25,26 తారీఖులలో గాత్రము, వీణ, వయోలిన్, వేణువు, మృదంగం విభాగాలలో సబ్‌జూనియర్ (12 సం॥లోపు), జూనియర్ (16 సం॥లోపు), సీనియర్-1 (20 సం॥లోపు), సీనియర్-2 (20-40 సం॥లోపు)మరియు రాగం, తానం, పల్లవి (గాత్రము) నందు పోటీలు జరుగును.**

**పూర్తి వివరాలకు : 9849883416 సంప్రదించగలరు.**

## శంకరమఠం-కాకినాడలో సంగీత కార్యక్రమాలు


29.9.19 నుండి 8.10.19 వరకు ప్రతిరోజు సాయంత్రం 7గం॥లనుండి 8.30 వరకు జరిగాయి. శ్రీ కె.టి.సుబ్బరాయన్, శ్రీ వి.శ్రీనివాస్ వయోలిన్ మృదంగ సహకారాలు అందించారు. 29.9.19 బాలభవన్ కాకినాడ విద్యార్థులచే వీణవాదన కార్యక్రమం జరిగింది.

30.9.19న గాయని శ్రీమతి చావలి సూర్యకుమారి గాత్ర సంగీత సభలో శ్రీమహాగణపతే, అన్నపూర్ణే విశాలాక్షి, సరస్వతీ విధియువతి, కనుగొంటిని, మాతంగి శ్రీరాజరాజేశ్వరి, రామ ఇకనన్ను బ్రోవరాదా అంశాలు చక్కగా గానం చేశారు. నిర్వాహకులు శ్రీమతి కె.యస్.యస్.లక్ష్మి సూర్యకుమారి గారిని సత్కరించారు.

1.10.19న 'మల్లాది శుభప్రద గారి శిష్యబృందం, 2.10.19 టి.సతీష్ బృందంవారిచే గాత్రసభ జరిగింది.

3.10.19న శ్రీరామసమాజం ఉచిత సంగీత పాఠశాల ఉపాధ్యాయని కుమారి బారు సాహితీ ఆశ్రిత గాత్రకచేరీ జరిగింది. శరణయ్య విఘ్నేశ, సారసముఖి, పంచాషట్‌పీఠరూపిణి; రాగమాలికలో సదాశివాష్టకం, సద్గురు రాయ(మరాఠిఅభంగ్), రామకృష్ణగోవింద, గోవర్ధనగిరిధార, స్మరవారం వారం, నారాయణ తేనమోనమో అంశాలు చక్కగా పాడివినిపించారు. మఠంతరఫున గానకళ సంపాదకులు మునుగంటి వెంకట్రావు కళాకారుల్ని సత్కరించారు.

4.10.19న కు॥ గౌరి,శ్రీమతి శకుంతల యుగళం గానం, 5.10.19న శ్రీమతి టి.శైలజ & కె.ఉదయలక్ష్మి – వైజాగ్ గాత్ర సభ, 6.10.19 టి.కావ్య కీర్తి గాత్రం, 7.10.19న శ్రీ బి.వి.ఎస్.శర్మవేణుగాన కచేరి, 8.10.19న స్నేహ సౌందర్య గాత్ర సభ జరిగింది.




KRUTIS OF
NALLAN CHAKRAVARTHY MURTHY
NCM
MUSIC
SERIES
నూతన శతకీర్తన స్వరావళి
Nutana Satakeertana Swaravali
ప్రాచీన రాగ కృతి మంజరి
అపూర్వరాగ కృతిమంజరి
Apoorvaraga Kruthimanjari
రాగాంగరాగ కృతి మంజరి
RAGANGA RAGA KRITHI MANJARI
Smt. Laxmi
Coordinating
Secretary
NCM Trust
దేవీమూర్తి
నవ సుధా దీప్తి
Devi Murthy Nava Sudha Deepti
❖ NUTANA SATA KEERTANA SVARAVALI
❖ PRACHINA RAGA KRUTI MANJARI
❖ APURVARAGA KRUTI MANJARI
❖ RAGANGA RAGA KRUTI MANJARI
❖ DEVIMURTHY NAVA SUDHA DEEPTI
Composed & Rendered by
Nallan Chakravarthy Murthy


COMPOSITIONS OF NALLAN CHAKRAVARTHY MURTHY
VARNAMS
జనకరాగ
వర్ణ మంజరి
నవ్య తాన
వర్ణములు
Navya Thana Varnamulu
ఘనరాగ
వర్ణపంచకమ్
Ghana Raaga Varna Panchakam
భావ రాగ తాళ వర్ణ మంజరి
BHAVA RAGA TALA VARNA MANJARI
KRUTIS
ప్రాచీన రాగ కృతి మంజరి
అపూర్వరాగ కృతిమంజరి
దేవీమూర్తి
నవ సుధా దీప్తి
Devi Murthy Nava Sudha Deepti
నూతన శతకీర్తన స్వరావళి
Nutana Satakeertana Swaravali
THILLANAS & PADAMS
ద్వాదశ తిల్లాన మాల
Dwadasha Thillana Mala
నవ నవ్య పదములు
NAVA NAVYA PADAMS
Cell : 9177229391

## స్వర్గీయ శ్రీ ఇవటూరి విజయేశ్వరరావు వర్ధంతి

10.11.2019న శ్రీ విజయ త్యాగరాజ సంగీత సభ, మరియు బి.వి.కె.కళాశాల విశాఖపట్నం సంయుక్త ఆధ్వర్యంలో 'సంగీతకళాసాగర' స్వర్గీయ శ్రీ ఇవటూరి విజయేశ్వరరావు గారి వర్ధంతి సందర్భంగా సంగీత కళానిధి పద్మశ్రీ అవసరాల కన్యాకుమారి చెన్నై వారి వాయులీన కచేరి ఆద్యంతం వీనుల విందుగా జరిగింది. హంసధ్వని రాగంలో వాతాపిగణపతింభజే తో కచేరీ ప్రారంభించి, రౌతిగౌళరాగం నన్ను విదచి కదలకురా, గురులేకుటువంటి" గౌరి మనోహరి రాగం, కదనకుతూహలం రాగంలో 'రఘువంశ' హిందోళలో 'సామజవరగమన'లకు శ్రోతలను మంత్రముగ్ధుల చేశారు. ప్రధానాంశంగా శ్రీకాంతిమతీం 'హైమవతిరాగం' దీక్షితార్ కృతి అందులో రాగమాకా స్వర కల్పన అత్యద్భుతంగా సాగింది. తదనంతరం శేషాద్రి అనేరాగంలో అన్నమయ్య కీర్తన, "వెంకటాచలనాయపురం దరదాసుకృతి, తందనాన భళా అన్నమయ్య కీర్తన, గోవిందా వారి గోవింద నామ సంకీర్తన - రాగమునికలతో శ్రోతలను పరవశింపచేశారు. వీరికి సహకార వైలెన్ కుమారి ఎమ్.శ్రీరమ్య మృదంగంపై సంగీత సుధానిధి శ్రీ వంకాయల వేంకటరమణ మూర్తి శ్రీ జి.వెంకటేష్ మోర్సింగ్‌పై చక్కగా సహకరించారు. శ్రీ వంకాయల వెంకటరమణమూర్తి గారి తనియావర్తనం శ్రోతలను అలరించింది. బి.వి.కె. కళాశాల చైర్మన్ కళాకారులను సత్కరించారు.

## సద్గురు సన్నిధిలో వాగ్గేయకార దర్శిని

రాజమండ్రిలో జరిగిన వాగ్గేయకార దర్శిని కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీమతి డి.ఆంజనావతి, డి.యన్.ఎస్.లక్ష్మీభాస్కరి, శ్రీమతి టి.రామలక్ష్మికుమారి, శ్రీమతి సి.నాగరత్నం, శ్రీమతి డి.విజయగౌరి, శ్రీమతి ఎమ్.సీతామహాలక్ష్మి, శ్రీమతి బి.శివకుమారి, శ్రీమతి జి.శ్రీదేవి, శ్రీమతి ఎమ్.గంగాభవాని, కుమారి శివసాహితి, కుమారి సాత్విక, కుమారి ఎమ్.రూపశ్రీ, కుమారి సి.హెచ్.సంజన, చి॥రఘురామ్, చి॥గ్రీష్మ, చి॥బి.జ్ఞానకీర్తన, చి॥దీపిక, చి॥హాసిని, చి॥వెన్నెలశిరి, చి॥ధన్విక, చి॥విద్యశ్రీ, చి॥యోగప్రియ




ఉమాసుతం త్రిశక్తి-రూపకం-మంగళంపల్లి బాలమురళీకృష్ణ బాలకృష్ణమోహనస్వరజతి-ఆది-కొచ్చర్లకోట రామరాజు మోహనరాగం, నిన్నుకోరి-మోహన-ఆది-రామనాథ పురం శ్రీనివాసయ్యర్, శ్రీగాయత్రీ దేవి-వలజి-ఆది-ఒగిరాల వీరరాఘవ శర్మ, అంబా సరంభా-ఆరభి-ఆది-పొన్నయ్య పిళ్ళై, భాగ్యదలక్ష్మీ -మధ్యమావతి-ఆది-పురందరదాసు, నీవేనన్ను-కాంభోజి - ఆది -కున్నక్కుడి కృష్ణయ్యర్, హిమగిరి తనయే-శుద్ధధన్యాసి-అది -ముత్తయ్య భాగవతార్, మాయాతీత స్వరూపిణి-మాయా మాళవగౌళ - రూపకం-పొన్నయ్యపిళ్ళై, సీతరాముల కున్న పరస్పర -సింధుభైరవి-అది-ఆదిభట్ల నారాయణ దాసు, మాధవమామవ -నీలాంబరి-ఆది,నారాయణ తీర్థుల తరంగం, నిందతి చందన -కానడ-ఆది-జయదేవుని అష్టపది, సరస్వతి సకల కళామయి -సరస్వతీ రాగం -ఆది-బుచ్చయాచార్యులు, రారా రాజీవలోచన -మోహనరాగం-ఆదితాళం-చౌకకాలం-మైసూరు వాసుదేవాచారి పరిదాన మిచ్చితే-బిలహరి రాగం-ఖండచాపు-పట్నం సుబ్రహ్మణ్య య్యర్, కృష్ణం కలయసఖి-భైరవిరాగం- ఆది- నారాయణతీర్థుల తరంగం, వినుమని శ్రీరాముడు - సావేరి రాగం -ఆదితాళం -ఆధ్యాత్మరామాయణ కీర్తన -మునిపల్లె సుబ్రహ్మణ్య కవి, తిల్లానా-ధనశ్రీరాగం-స్వాతి తిరునాళ్ అంశాలు పాడారు.

## శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘము - గుంటూరు

స్థానిక లక్ష్మీపురమందలి శ్రీ త్యాగరాజస్వామి కళావేదిక యందు తేది. 03.11.2019 ఆదివారం సాయంత్రం గం॥6.30లకు 'వాద్యసమ్మేళన' సంగీత కచ్చేరీ జయప్రదముగా జరిగినది.

శ్రీ షేక్ కనుమూర్ మస్తాన్‌సాహెబ్ (ఒంగోలు) వేణువు

శ్రీ యస్.ఎమ్.సుభాని (చెన్నై) మాండొలిన్

శ్రీమతి బి.వి.దుర్గాభవాని (విజయవాడ) వయోలిన్

శ్రీ ఎమ్.శ్రీధర్ (నూజివీడు) మృదంగం

శ్రీ ఎమ్.అశోక్ (నెల్లూరు) డోలు

కర్ణాటక సంగీత సంప్రదాయ సుషిర, అవనధ వాద్యములు (గాలి,చర్మ) వేణువు, మృదంగం, డోలు, పాశ్చాత్యసంప్రదాయ తంత్రీవాద్యములు మాండొలిన్, వయోలిన్ వాద్య సమ్మేళనముతో జరిగిన కర్ణాటక శాస్త్రీయ సంగీత కచ్చేరీ సభారంజకముగా జరిగినది. మందారాగంలో మైసూరరు వాసుదేవా - చార్యుల వర్ణరచనతో కచ్చేరీ ప్రారంభమయినది. ముద్దుస్వామి దీక్షితుల రచన 'వాతాపిగణపతి', త్యాగరాజు రచనలు - శ్రీరాగం - ఎందరోమహానుభావులు, హంసనాదం - 'బంటురీతి' కర్ణాటక బేహాగ్ - 'నేనెందువెదకుదురా', కల్యాణవసంతం - 'నాదలోలుడై', పూర్ణచంద్రిక - 'తెలిసిరామచింతన', ప్రధానంగా అభేరిలో విస్తరించిజేసిన రాగాలాపన, తానం, స్వరకల్పనలతో - 'నగుమోము' కదన కుతూహలంలో - రఘువంశ సుధాంబుధి, పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ రచన మొదలైనవి వాయించేరు. కర్ణాటక బేహాగ్, కల్యాణవసంతం, అభేరి రాగాలాపనలు రసరంజకంగా భాసించేయి, శ్రీ మస్తాన్ సాహెబ్, శ్రీసుబాని, శ్రీమతి దుర్గాభవాని

సమర్థవంతంగా ప్రకాశింపజేసిన దురితకాల స్వరకల్పనలు శ్రోతలను రంజింపజేసేయి శ్రీశ్రీదర్, శ్రీ అశోక్‌లు పరిమిత నాదములతో లయసహకారం, తనిఆవర్తనములను అందించేరు. సంగీత సుహృద్భావనలమధ్య – మంగళంతో సంగీత వాద్య కచ్చేరీ జయప్రదంగా ముగిసినది. కార్యక్రమమును పర్యవేక్షించినవారు : శ్రీ వి.యస్.ఎన్.మూర్తి, శ్రీ నేతివిశ్వేశ్వరరావు శ్రీ యస్.గిరిజాశంకర్

**– రామలక్ష్మి వేమూరి.**

## గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి - గుంటూరు

నెలవారీ కార్యక్రమాలలో భాగంగా 02.11.2019న స్థానిక అన్నమయ్య కళావేదిక శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం బృందావన్ గార్డెన్స్‌లో డా॥ మాధవపెద్ది విజయలక్ష్మి రచించిన 'వాగ్గేయకార వాఙ్మయము – నవవిధ భక్తి రీతులు' పుస్తకా విష్కరణ జరిగింది. తూములూరి నిధిమేఖల సమ్మోహిత్ జ్యోతి ప్రజ్వలన చేసారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా॥ మల్లెల మధుసూదన్ పాల్గొన్నారు. సంగీతం నేర్చుకుంటే వచ్చే ప్రయోజనాలను తెలియచేసారు. గ్రంధావిష్కరణ డా॥ యం.డి.వి.రమణారావు హోమియో ఫిజీషియన్ చేసారు. అనంతరం గ్రంధ సమీక్ష చేసారు.

డా॥ మాధవ పెద్ది విజయలక్ష్మి మాట్లాడుతూ వాగ్గేయకారులు గురించి, వారి రచనలలో నవవిధ భక్తి రీతులు ఏవిధంగా వివరించారో శ్రవణం, కీర్తనం, స్మరణం పాద సేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మ నివేదనలు వారి రచనలో పొందు పరచిన తీరును విశ్లేషణాత్మకంగా వివరించారు.

అనంతరం మాధవపెద్ది సిస్టర్స్ మాధవపెద్ది పద్మజ –గిరిజ శాస్త్రీయ సంగీత కచేరీ ప్రారంభిమైంది. డా॥విజయలక్ష్మి ప్రతి యొక్క భక్తికి వాఖ్యానం చెప్పిన అనంతరం దానికి సంబంధించిన వాగ్గేయకారుల రచన చక్కగా పాడారు. ప్రణమామ్యహం, కంచి కామాక్షి, అన్నమయ్య రచన విన్నపాలు, కర్ణాటక దేవగాంధారిలో మైసూరు వాసుదేవాచారి కృతి భజరే హేమానస, స్మరణ భక్తిగా రీతి గౌళలో జననీ నిన్ను వినా; పాదసేవనగా భైరవి కామాక్షి స్వరజతి, అర్చన–తోడి రాగంలో ఆరగింపవే, వందన భక్తికి వందనమోరఘునందన, దాస్యభక్తికి గా నిత్యకల్యాణి రాగ మాలిక, సఖ్య భక్తికి మామవ పట్టాభిరామ, ఆత్మ నివేదన భక్తిగా అపరాధ నపరాధి రామయ్యా, చివరగా విజయమంగళధాత్రితో కచేరీ ముగిసింది. చౌకకాలం కీర్తనలు, చక్కని రాగాలాపన, వ్యాఖ్యానం ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమాన్ని క్రీ॥శే॥ మాధవపెద్ది లక్ష్మణమూర్తి గారి దివ్య సంస్మరణార్ధం వారి కుటుంబ సభ్యులు సమర్పించారు. వయోలిన్‌పై హేమాద్రిచంద్రకాంత్, మృదంగంపై డా॥ అనీల్ చక్కగా సహకార వాయిద్యం అందించారు. కార్యక్రమాన్ని ప్రధాన కార్యదర్శి ఎమ్.వై. శేషురాణి, పాటిబండ లలిత, మంగాదేవి పర్యవేక్షించారు.

## సనాతన సంప్రదాయ సంగీత భారతి, శ్రీ సద్గురు సంగీత సమితి, హైదరాబాద్

వారి ఆధ్వర్యంలో 31.10.2019 నాటి గాత్ర సంగీత సభ హైద్రాబాద్ శ్రీలలితా కామేశ్వరి హాలునందు జరిగింది. ఇందు శ్రీ ఎన్.సి.హెచ్.కౌశిక్ కల్యాణ్ వారి తాతగారైన శ్రీమాన్ ఎన్.సి.హెచ్.కృష్ణమాచార్యులవారి రచనలను గానం చేసి విలువలను గుర్తుచేశారు. మరియు తండ్రిగారైన ఎన్.సి.హెచ్. బుచ్చయాచార్యులగారి రచనలను గానం చేశారు.



శ్రీ కోమాండూరి అనంతకృష్ణ వయోలిన్‌పై, శ్రీ శ్రీనివాస గోపాలన్ మృదంగంపై శ్రీ బి.జనార్ధన్ ఘటంపై చక్కని సహకారం అందించారు. కళ్యాణి అటతాళ వర్ణం, గజవదన– కేదారం–ఆది– కృష్ణమాచార్యులవారి రచన; పరమార్ధమిదే – కీరవాణి – ఆది – కృష్ణమాచార్యులవారి రచన; గోవర్ధన గిరీశం – హిందోళ– రూపకం –దీక్షతార్; నీవల్ల–కాపి– ఖండచాపు– త్యాగరాజు; 'సంగీత సాహిత్య కళానిధిం'–తోడి–ఆది – శ్రీమాన్ ఎన్.సి.హెచ్. బుచ్చయాచార్యుల రచన; విడజాలదురా – జనరంజని –ఆది–త్యాగరాజు;రాగం– తానం– పల్లవి– పూర్వీకళ్యాణి –చతుర స్రజాతి ఝంపెతాళం– ఖండగతి; అష్టపది–రాగమాలిక; అన్న మాచార్య కీర్తన;అఠాణా రాగ తిల్లానా–ఆది– ఎన్.సి.హెచ్.కె.– వినిపించారు.

## VEENA COMPETITIONS

Veena Doreswamy Iyengar Memorial Trust is conducting veena competitions in Junior and Senior categories on January 25th and 26th 2020 as part of the Centenary celebrations of Dr. Mysore V. Doreswamy Iyengar. Competitions will be held at Ananya Sabhangana, 4th Main, Malleshwaram, B'lore - 3. Attractive cash prizes will be awarded to winners.